بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు:
సయ్యద్ రసూల్
నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్
అక్బర్

# బదర్
తెలుగు వార పత్రిక
The Weekly
BADAR
Qadian
Telugu

సంపుటి 3
సంచిక 17
వార్షిక చందా
500/-రూ॥

www.akhbarbadrqadian.in

26 ఏప్రిల్ 2018, 09 షహబాన్ 1439 హి.ఖ, 26 షహాదత్ 1397, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ۔

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّہَا الَّذِیۡنَ اٰمَنُوۡا
کُلُوۡا مِنۡ طَیِّبٰتِ مَا رَزَقۡنٰکُمۡ
وَاشۡکُرُوۡا لِلّٰہِ اِنۡ کُنۡتُمۡ اِیَّاہُ تَعۡبُدُوۡنَ

" ఓ విశ్వాసులారా! మేము మీకు ప్రసాదించిన అహార పదార్థముల నుండి శ్రేష్ఠమైన వాటినే తినుడు. మీరు అల్లాహ్‌నే ఆరాధించు వారే అయినచో అతనికి కృతజ్ఞతలు తెలుపుడు. " **(బఖ్రహ్ :173)**

ఏప్రిల్ 4, 1905వ సంవత్సరములో భూకంపములు సంభవించినప్పుడు అల్లాహ్ తాలా నుండి నాకొక సందేశము అందినది. ఈ భూకంపాలే కాదు ఇంకా మరికొన్ని భూకంపాలు వచ్చును అని తెలియజేయడం జరిగింది. అందుకోసమే నేను ముందు జాగ్రతగా కుటుంబ సమేతముగా, మరియు అధికశాతం జమాఅత్ సభ్యులతో కలసి తోటలో ఉండడం ప్రారంభించాము.

ఒక రోజు ఉదయం వేళ నేనొక స్వప్నమును చూశాను. అందులో అబ్దుర్రహ్మాన్ అనబడే ఒక వ్యక్తి మా ఇంటికి వచ్చెను. ఇంట్లో నిలబడి జ్వరం తగ్గిపోయిందని తెలుపెను. దేవుని మహత్యం ఎంత గొప్పదో చూడుము. ఒకవైపు నేను స్వప్నము చూస్తునే ఉన్నాను, మరోవైపు నరాలను పట్టి చూడగా జ్వరం మచ్చు కూడ కనిపించలేదు.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

120వ నిదర్శనము: అంజుమన్ హిమాయతుల్ ఇస్లాం లాహోర్ గురించి అల్లాహ్ తాలా నాకొక చిహ్నమును చూపించెను. ఈ చిహ్నపు మొదటి సాక్షులు ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ గారు బదర్ పత్రిక సంపాదకులైనందున వారు వ్రాసిన లేఖనే సాక్ష్యముగా ఈ క్రింద పేర్కొనబడుతుంది. ఇదియే ఆ లేఖ:

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ
نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ

మా గురువుగారు, మా వాగ్దాత మహ్ది గారు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూదుస్సలాతు గారికి.

అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్‌కాతహు.

గౌరవనీయుడా! నాకు తెలిసిన విషయమునంతయు మీ సన్నిధిలో వ్రాస్తున్నాను. ఆ విషయమేమనగా, ఏప్రిల్ 1898 లో ఉమ్మహాతుల్ మోమినీన్ అనే పుస్తకం క్రైస్తవులు ప్రచురించినప్పుడు లాహోర్‌కు చెందిన హిమాయతుల్ ఇస్లాం సంస్థకు చెందిన వారు ఈ పుస్తకమును ప్రచురించకుండా అడ్డుకోవాలని, ఆ పుస్తకమును ఇంత ఘోరముగా రచించిన వ్యక్తిని చట్టపరముగా కఠినముగా శిక్షించాలని ప్రభుత్వానికి ఒక అభ్యర్థనను సమర్పించిరి. ఆ సమయంలో ఈ భవదీయుడు అకౌంటెంట్ జర్నల్ కార్యాలయములో ఉద్యోగం చేయుచున్నాడు. రెండు మూడు రోజుల కొరకు ఒక వివాహ వేడుకకోసం ఖాదియాన్‌కు నేను రావడం జరిగింది. ఆ సమయంలో హుజూర్ గారి సన్నిదిలో అట్టి అభ్యర్థనను గూర్చి ప్రస్తావించడం జరిగింది. అప్పుడు హుజూర్ గారు అనేక మంది అనుచరులతో అందులో హజ్రత్ మౌల్వీ ముహమ్మద్ అలి ఎం.ఏ గారు కూడ ఉండిరి. తోట వైపు కాలి నడకకు వెళ్ళుచుండిరి. ఆ సమయంలో హుజూర్ గారు ఆ సంస్థ వారు చేసిన పని సరైనది కాదని, అలా అభ్యర్థనను ఇచ్చుటను మేము వ్యతిరేకిస్తున్నామని సమాధానం ఇచ్చినట్లు నాకు బాగా గుర్తున్నది. అంతేగాకా హుజూర్ గారు ప్రభుత్వ సన్నిదికి పంపిన ఆ అభ్యర్ధన పత్రమును వ్యతిరేకిస్తున్నట్లు తమ ఒక రచనలో మే 4, 1898లో ప్రచురించిరి. ఈ విషయముపై అంజుమన్ వారు చాలా అల్లరులు సృష్టించిరి. పత్రికలో హుజూర్‌కు వ్యతిరేకముగా కథనములు కూడ ప్రచురించిరి. ఆ రోజులలోనే హుజూర్ గారు మరల కాలినడకకు వెళ్ళినప్పుడు ఇలా తెల్పిరి. అంజుమన్ హిమాయతుల్ ఇస్లాం చేస్తున్న పనిని గూర్చి ఈ విధముగా సువార్తవాణి అందినది. **సతజ్‌కురునా మా అఖూలూ లకుం వ ఉఫవ్విజు అమిరి ఇలల్లాహి.** దాని అనువాదమును, వివరణను హుజూర్ గారిట్లు తెల్పిరి. ఈ విధానాన్ని అనుసరించడం చాలా పెద్ద తప్పు అని అతి తొందరలో అంజుమన్ వారు నా మాటను గుర్తు చేసుకొందురు. అంతేగాకా ఏ మార్గమును నేను ఎంచుకున్నానో అనగా వ్యతిరేకుల నిందారోపణలను ఖండిస్తూ, వాటికి సమాధానములను ఇవ్వడం దానిని దేవునికి అంకితం చేస్తున్నాను. అనగా నా కార్యదీక్షతను అల్లాహ్‌యే కాపాడును. కాని ఉమ్మహాతుల్ మోమినీన్ రచయితను శిక్షింపజేయాలని అంజుమన్ వారు చేసిన ప్రయత్నం విఫలమగును. అంతేగాకా ముందుగా చేసిన హెచ్చరికయే సరయైనదని వారు గ్రహించెదరు. ఆ దైవవాణిని ఆలకించిన రెండు మూడు రోజుల తరువాత నేను తిరిగి లాహోర్‌కు వెళ్ళితిని. అలవాటు ప్రకారముగా అక్కడ మస్జిద్ గమ్టి బాజార్ లాహోర్ వద్ద ఒక సమావేశమును ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సమావేశంలో ఈ భవదీయుడు ఖాదియాన్‌కు చెందిన సంఘటనను వివరించెను. ఆ దైవవాణిని, దాని విశ్లేషణలను అక్కడి వారిలో చాలా మందికి తెలియపర్చితిని. నేను వినిపించి వినిపించగానే వారిలో నుండి ఒకరు నిలబడి అంజుమన్ వారికి లెఫ్టినెంట్ గవర్నర్ నుండి మీ అభ్యర్థనను తిరస్కరించడం జరుగుతుందని, ఉమ్మహాతుల్ మోమినీన్ రచయితను ఏ విధముగా కూడ చట్ట పరముగా శిక్షించలేమని సమాధానం వచ్చినట్లు సభాముఖముగా తెలిపెను. అప్పుడు ఆ విషయమును వినడం అక్కడ ఉన్నటువంటి సభికులందరి విశ్వాస పటిష్ఠతకు దారి తీసింది. అందరు దేవుని అద్వితీయ కార్యముల పట్ల అతడిని పొగడసాగిరి.

భవదీయుడు.
హుజూర్ గారి కాలితొడుగుల సేవకుడు
ముహమ్మద్ సాదిఖ్.

121వ నిదర్శనము: ఏప్రిల్ 4, 1905వ సంవత్సరములో భూకంపములు సంభవించినప్పుడు అల్లాహ్ తాలా నుండి నాకొక సందేశము అందినది. ఈ భూకంపాలే కాదు ఇంకా మరికొన్ని భూకంపాలు వచ్చును అని తెలియజేయడం జరిగింది. అందుకోసమే నేను ముందు జాగ్రతగా కుటుంబసమేతముగా, మరియు అధికశాతం జమాఅత్ సభ్యులతో కలసి తోటలో ఉండడం ప్రారంభించాము. ఆ తోటలోని విశాల మైదానంలో రెండు గుడారాలు ఏర్పాటు చేయించి అందులో ఉండడం ప్రారంభించాము. ఆ రోజులలోనే మా కుటుంబ సభ్యులు కొందరు తీవ్ర అనారోగ్యమునకు గురి అయ్యారు. ఎంత ప్రయత్నించినా జ్వరం తగ్గేది కాదు. పైగా దగ్గు కూడ ఉంది. నా ప్రియ మిత్రులు మౌల్వీ హకీం నూరొద్దీన్ గారు వైద్యం చేసేవారు. అయినా కూడ ఫలితం కనిపించలేదు. కదలలేని పరిస్థితి ఏర్పడింది. మహిళలను మంచంపై కూర్చోబెట్టి రాత్రి వేళ గుడారాలలోకి తీసుకవెళ్ళేవారు, ఉదయం వేళ బయటకు తీసుకవచ్చేవారు. దినదినము శరీరము బలహీన పడసాగెను. చివరికి నేను శ్రద్దతో దుఆ చేశాను. అప్పుడు **ఇన్న మఅఇయా రబ్బీ సయఅదీన్** అనగా నా సంరక్షకుడు నా వెంట ఉన్నాడు. అతడే జబ్బును గూర్చి , వైద్యంను గూర్చి ఏ విధముగా చేయాలి అని తెలుపును. ఈ దైవవాణి అందిన కొన్ని క్షణాలలోనే ఈ వ్యాది కాలేయం వేడి కావడం వలన వచ్చిందని, అందుకు వైద్యం షిఫాఉల్ అస్ఖామ్‌లో పేర్కొనబడిందని ఆ వైద్యం ద్వారా స్వస్థత కలుగునని ఆ ఔషదమును సిద్ధం చేయించడం జరిగింది. ఆ ఔషదమును మూడు నుండి నాలుగు సార్లు వేసుకోవడం వలన ఒక రోజు ఉదయం వేళ నేనొక స్వప్నమును చూశాను. అందులో అబ్దుర్రహ్మాన్ అనబడే ఒక వ్యక్తి మా ఇంటికి వచ్చెను. ఇంట్లో నిలబడి జ్వరం తగ్గిపోయిందని తెలుపెను. దేవుని మహత్యం ఎంత గొప్పదో చూడుము. ఒకవైపు నేను స్వప్నము చూస్తునే ఉన్నాను, మరోవైపు నరాలను పట్టి చూడగా జ్వరం మచ్చు కూడ కనిపించలేదు.

**(హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 287).**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-**

**దైవ మార్గంలో ప్రచారం చేయు కార్యకర్తల కోసం పాఠ్యాంశము.**

**ముందు మాట**

**మసీహ్ (అ) మరణం:**

హజ్రత్ ఈసా (ఏసుక్రీస్తు) అలైహిస్సలాం అల్లాహ్ తాలా యొక్క గౌరవనీయులైన ఒక ప్రవక్త. ఇతర ప్రవక్తలు, సందేశహరుల వలే వారు కూడ తమ లక్ష్యమును పూర్తి చేసుకొని ఈ ప్రపంచము నుండి వెళ్ళిపోయిరి. హజ్రత్ ఈసా (ఏసుక్రీస్తు) సజీవ సిద్ధాంతంను ఏ విధముగా చూసిన అది ఇస్లాం సిద్ధాంత పరిధిలోకి రాదు. ఎందుకనగా అటువంటి సిద్ధాంతం పవిత్ర ఖుర్‌ఆన్ మరియు అహాదీస్‌ల బోధనలకు పూర్తి భిన్నముగా గలదు. అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం కూడ ఈసా (ఏసుక్రీస్తు) జీవన్మరణ సమస్యను ఒక ప్రాథమిక సమస్యగా పరిగణించారు. వారు (అ) ఇట్లనిరి:

"గుర్తుంచుకోవలసిన అంశమేమనగా, మనలో, మన వ్యతిరేకులలో ఎవరు సత్యవంతులు, ఎవరు అసత్యవంతులని పరీక్షించుటకు హజ్రత్ ఈసా (అ) జీవన్మరణం ప్రామాణికముగా గలదు. ఒకవేళ హజ్రత్ వాస్తవముగా సజీవంగానే ఉన్నచో నా వాగ్దానాలన్నియు అసత్యము, నా ఆధారములన్నియు వ్యర్థం. కాని వాస్తవానికి పవిత్ర ఖుర్‌ఆన్ దృష్ట్యా మృతిచెందినచో మన వ్యతిరేకులు తప్పుడు సిద్ధాంతమును కల్గి ఉన్నారు.

ప్రస్థుతం పవిత్ర ఖుర్‌ఆన్ ప్రామాణికముగా గలదు. కావున ఆలోచించుము."

(తోహఫ గోల్డవియ, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 264)

**మసీహ్ నాసిరి అలైహిస్సలాం మరణం:**

- యూదుల వాదనేమనగా, వారు హజ్రత్ మరియమ్మ కుమారుడైన ఏసును సిలువనెక్కించి హతమార్చినారు. కావున మూసా (అ) పుస్తకం (ఇస్తస్‌నా 21-23) స్పష్టమైన ఆదేశానుసారం ఏసు (అ) శాపగ్రస్థుడైనాడు. (అల్లాహ్ అలా చేయకుండు గాకా) ఈ విధముగా చూసినచో ఏసు (అ) ఒక స్వచ్ఛమైన ప్రవక్తగా పరిగణించబడరు.

- క్రైస్తవులు అంగీకరించు నదేమనగా , ఒకవేళ హజ్రత్ మసీహ్ (ఏసుక్రీస్తు) అలైహిస్సలాం సిలువపై మరణించినను మూడవ రోజు సమాధిలో నుండి లేచెను. ఆ తరువాత తమ శిష్యులలో కొందరిని కొన్ని సందర్భాలలో కలిసినారు. ఆ తరువాత వారు ఆకాశంపై ఎత్తుకోబడెను.

పవిత్ర ఖుర్‌ఆన్ ఈ రెండు వాదనలను స్వీకరించడం లేదు. కాని హజ్రత్ మసీహ్ (ఏసుక్రీస్తు) అలైహిస్సలాం మరణించినట్లు అనేక ఖుర్‌ఆన్ సూక్తులు సాక్ష్యమిస్తున్నాయి.

ఈ సూక్తి అనువాదం ఏమనగా, " నీవు ఆజ్ఞాపించినది తప్ప మరేదియును నేను వారికి బోధించలేదు. అల్లాహ్ ను ఆరాధించుము, అతడు నాకు ప్రభువు మీకు ప్రభువు. నేను వారిలో ఉన్నంత వరకు వారిని కనిపెట్టియుంటిని, నీవు నాకు మరణమిచ్చిన తరువాత నీవే వారిని కనిపెట్టుచుంటివి. నీవే ప్రతి దానికి సాక్షివి.

(అల్ మాయిదా: 118)

ఈ సూక్తి ద్వారా తెలియునదేమనగా హజ్రత్ ఏసుక్రీస్తు అలైహిస్సలాం మరణం తరువాత క్రైస్తవులు తప్పుద్రోవ పట్టారు. వారు (అ) సజీవంగా ఉన్నప్పుడు తప్పుద్రోవ పట్టలేదు. వాస్తవానికి క్రైస్తవులు నేటి కాలంలో తప్పుద్రోవ పట్టారు. అందుకే ఏసుక్రీస్తును మరియు వారి తల్లి మరియంను ఆరాధిస్తున్నారు. తద్వారా తెలియున దేమనగా ఏసుక్రీస్తు మరణించాడు.

(నోట్) " " అర్థం ఏమనగా, నీవు ఎప్పుడైతే నాకు మరణంనిచ్చావో. తవఫ్ఫి అనే పదం పవిత్ర ఖుర్‌ఆన్‌లో 25 చోట్ల రావడం జరిగింది. అందులో 23 చోట్ల ఈ పదానికి ఆత్మను వశపర్చుకోవడం లేదా మరణించడం అనే అర్థాలను సాధారణ ముస్లింలు తీసుకున్నారు. కాని కేవలం 2 చోట్ల మాత్రమే అది కూడ ఈసా (ఏసుక్రీస్తు) అలైహిస్సలాం విషయంలో మాత్రం మరణం అని భావించడం లేదు.

రెండవ సూక్తి ద్వారా తెలియునదేమనగా, " అల్లాహ్ ఇట్లనెను: ఓ ఏసు! నిశ్చయముగా నీకు నేను మరణం కలిగింతును. నా సన్నిధిలో నీకు ఉత్తమ స్థానము నిత్తును. అవిశ్వాసుల నుండి వడబోసి నిన్ను వేరు చేయుదురు. నిన్ను అనుసరించువారిని నిన్ను నిరాకరించు వారిపై ధర్మ నిర్ణయ దినము వరకు అధికారులుగా చేయుదును.

(ఆలే ఇమ్రాన్ : 56)

ఈ సూక్తి ద్వార కూడ తెలియునదేమనగా అల్లాహ్ వాగ్దానము ప్రకారం ముందుగా వారి మరణం సంభవించవలసి ఉంది. ఆ తరువాత అల్లాహ్ సన్నిధి వైపు తీసుకపోబడునని గలదు. కావున వాస్తవానికి కూడ ఆ విధముగానే జరిగింది. ముందుగా వారు మరణించారు. ఆ తరువాత వారి ఆత్మ దైవ సన్నిధికి చేరుకుంది. ఒకవేళ అలా జరగనిచో అల్లాహ్ వాగ్దానానికి భిన్నముగా జరిగినట్లవుతుంది. (నిసా: 158-159)

ఈ సూక్తి తెల్పునదేమనగా, యూదులు వారి (అ)ని హత మార్చలేదు. వారు సిలువపై కూడ మరణించలేదు. .......... అల్లాహ్ తాలా తన వైపు తీసుకొనెను. రెండవ సూక్తిలో మొదలు మరణము నిచ్చెదనని, ఆ తరువాత తీసుకవెళ్ళెదనని ముందుగా వాగ్దానం చేసినందున ఈ సూక్తిలో రఫ అనే పదానికి సరైన అర్థం మరణం తరువాత తీసుకవెళ్ళడం. మరణించిన తరువాత కేవలం ఆత్మనే తీసుకవెళ్ళడం జరుగుతుంది కాని శరీరంను కాదు. ఇది ఈ ప్రపంచ నగ్న సత్యం. ఎవరిని గూర్చి అయినా ఒకరు " అతడు దేవుని వద్దకు వెళ్ళాడు " అని అన్నచో దాని కర్థం కేవలం అతడు మరణించాడనే గాని, అతడు శరీరంతో పాటు ఆకాశంపైకి వెళ్ళాడని అర్థం కాదు.

(ఆలే ఇమ్రాన్ : 145)

ఈ సూక్తి తెల్పునదేమనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నకు ముందు వచ్చిన ప్రవక్తలందరు గతించిపోయారు. ఇందులో కూడ హజ్రత్ ఈసా (అ) (ఏసుక్రీస్తు) కూడ గతించిపోయారనే విషయం తెటతెల్లమవుతుంది. ముసల్మానులు ఆలోచించవలసిన విషయమేమనగా, ఒకవేళ అల్లాహ్ తాలా ఎవరినైనా ఆకాశంపై సజీవంగా కూర్చొబెట్టినచో, కలియుగంలో మరల సంస్కరించుటకై వారినే పంపదలచినచో అందుకు అర్హులు ఎవరైనా ఉన్నచో అది కేవలం ప్రవక్తల నాయకుడు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్కరే. వారే మరణించినప్పుడు హజ్రత్ మసీహ్ (ఏసుక్రీస్తు ) ఎలా సజీవంగా ఉండగలరు?. ఈ అభిమతం క్రైస్తవులకు గర్వకారణమగును కాని ముసల్మానులకు కాదు.

**బదర్ తెలుగు వార పత్రిక పాఠకులకు ముఖ్యగమనిక:-**

సయ్యద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి అనుమతితో బదర్ తెలుగు వార పత్రిక వార్షిక చందాను పెంచడం జరుగుతుంది. నూతన మార్పుల తరువాత ఈ పత్రిక వార్షిక చందా 500 రూ॥ గా నిర్ణయించడమైనది. ఈ నిర్ణయిత చందా ఏప్రిల్ 2018 నుండి అమలులోకి వచ్చును. పేపర్. ప్రచురణ, తంతి తపాల మొ॥ వాటి ఖర్చులు పెరిగినందున తప్పని పరిస్థితులలో ఈ నిర్ణయం తీసుకోబడింది. కావున బదర్ తెలుగు వార పత్రిక పాఠకులకు చేయు విన్నపం ఏమనగా ఈ సంవత్సరం నుండి నూతనంగా నిర్ణయించబడిన చందాను చెల్లించుటకు ప్రయత్నించగలరు. అదే విధముగా బదర్ వార పత్రిక సంచాలకులకు, ప్రతి నిధులకు తెలియజేయు నదేమనగా ఈ నూతన ఆర్థిక సంవత్సరము నుండి పాఠకుల వార్షిక చందాను 500 రూ॥లుగా పరిగణలోకి తీసుకుంటు వారి నుండి సేకరించగలరని విన్నపం.

**ఇట్లు**

**మేనేజర్ బదర్ వార పత్రిక ఖాదియాన్.**

# జుమా ప్రసంగము

అనుచరులు రిజ్వనుల్లాహి అలైహిం స్థానములను ప్రస్తావించుచు ఒకచోట హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: "అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిం అజ్మయీన్ ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రకు గట్టి సాక్షులు. ఆయా సాక్షులను వృథా చేయవాడు, ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వమును వృథా చేయదలచును. అనుచరులు గౌరవించినవారే ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గౌరవించిన వారగుదురు. అనుచరులను గౌరవించనివారు ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గౌరవించని వారగుదరు. అలాంటి వారు ఒకవేళ నేను ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అభిమానిస్తున్నానని ప్రకటించుకున్నచో అట్టివారు అసత్యులనబడుదురు. ఎందుకనగా ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రేమించువారు అనుచరులను ద్వేషించే అవకాశము లేదు."

ఒకసారి వారు అనారోగ్యమునకు గురి అయినప్పుడు తమ మిత్రులతో ఇలా అనిరి. బహుశా నా రెండు కర్మలు అల్లాహ్ తాలాకు ఇష్టం కలుగవచ్చును. మొదటిది నేను ఎప్పుడు వ్యర్థ మాటాలు మాట్లాడలేదు. ఇతరులను గూర్చి చెడుగా మాట్లాడలేదు. ఒకరు లేని సమయంలో వారిని గూర్చి ఎన్నడు తప్పుగా మాట్లాడలేదు. రెండవది ఏ ముసల్మాను గురించి నా హృదయంలో ఈర్ష్య, అసూయ లేదు.

ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి అస్సలాము అలైకుం తెలిపి, గాడిదాపై నుండి క్రిందికి దిగి వచ్చి వారిని అల్లాహ్ తాలా వైపు ఆహ్వానించిరి. వారికి ఖుర్ఆన్ వినిపించిరి. అబ్దుల్లాహ్ బిన్ ఉబైయ్ ఓ మానవుడా? ఇది మంచిది కాదు. నీవు చెప్పేది నిజమే అయినను, మా సమావేశములలో మాకు ఇబ్బంది కలిగించకుము. తమ గుడారము వైపు తిరిగి పొమ్ము. నీవద్దకు వచ్చిన వారికి తెలుపుమని చెప్పిరి. అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ కూడ అక్కడ కూర్చొని ఉండెను. వారిట్లనిరి. ఓ రసూలుల్లాహ్! మీరు మా సమావేశములకు రాగలరు. మాకు ఆనందము కలుగును.

అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ గారి పావనమైన జీవితమును గూర్చి తెలుపమని అడుగగా వారు ఇలా తెల్పిరి. రెండు రకాతులు నఫిల్ నమాజ్ చదవనంత వరకు హ॥జ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ ఇంటి నుండి బయటకు వెళ్ళేవారు కాదు. అదే విధముగా బయటి నుండి ఇంటికి వచ్చినప్పుడు కూడ మొదట వజూ చేసుకొని రెండు రకాతుల నమాజ్ చదివేవారు.

వీరు క్షణక్షణం, అనుక్షణం అల్లాహ్‌ను తలచుకునేవారు. వారి విధేయతతో కూడిన ప్రామాణికము మనకు ఈ విధముగా తెలుస్తుంది. హ॥జ్రత్ అబూలైల ఇట్లనిరి. ఒకసారి ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖుత్బా ప్రసంగిస్తూ ప్రజలారా! కూర్చొండని ఆదేశించిరి. ఖుత్బా వినుటకు హరజత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ బయట నుండి ఖుత్బా వినుటకు మస్జిద్‌కు వచ్చుచుండిరి. వారక్కడే కూర్చొనిరి. ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారినుద్దేశించి ఇట్లనిరి. **జాదకల్లాహు హిరసన్ అలా తవాఇయతిల్లాహి వ తవాఇయతిరసూలిహి.** అనగా ఓ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్! అల్లాహ్ అతని ప్రవక్త పట్ల విధేయత గల నీ స్ఫూర్తిని అల్లాహ్ తాలా మరింత పెంచునుగాకా!.

"సారంశమేమనగా, మనము అల్లాహ్ తాలా ప్రీతిని ఆశించువారము కావలెను. అదియే మన జీవిత పరమార్థము కావలెను. మన ప్రయత్నములన్నియు కేవలం అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకే వినియోగించాలి. ఒకవేళ కష్టాలను అనుభవించడం వలనే, బాధలను చవిచూడడం వలనే మనకు లభించినను పొందుటకు ప్రయత్నించాలి. ఈ దైవ ప్రీతి ప్రపంచము మరియు దాని కోరికలన్నింటి కన్న ఎంతో శ్రేష్టమైనది.

అల్లాహ్ తాలా మనందరికి ఈ బాధ్యతను నెరవేర్చు అవకాశమును కల్పించుగాకా!. (ఆమీన్)

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హ॥జ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 16 మార్చి 2018 ( 16 అమాన్ 1397 హి.ష) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔

صِرَاطَ الَّذِينَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّينَ ۔

అనుచరులు రిజ్వనుల్లాహి అలైహిం స్థానములను ప్రస్తావించుచు ఒకచోట హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: "అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిం అజ్మయీన్ ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్రకు గట్టి సాక్షులు. ఆయా సాక్షులను వృథా చేయవాడు, ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వమును వృథా చేయదలచును. అనుచరులు గౌరవించినవారే ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గౌరవించిన వారగుదురు. అనుచరులను గౌరవించనివారు ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గౌరవించని వారగుదరు. అలాంటి వారు ఒకవేళ నేను ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అభిమానిస్తున్నానని ప్రకటించుకున్నచో అట్టివారు అసత్యులనబడుదురు. ఎందుకనగా ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రేమించువారు అనుచరులను ద్వేషించే అవకాశము లేదు."

(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 278, ఎడిషన్ 1985)

వారిట్లనిరి: "అనుచరుల పవిత్ర వర్గము ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వస్లలంను ఎన్నడు వీడలేదు. వారి మార్గములో ప్రాణాలర్పించుటకు వెనుకాడేవారు కాదు. వెనుకాడలేదు."

మరల ఇట్లనిరి: " ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలో వారెంతగా లీనమైనారనగా, అన్ని రకాల బాధలను, దు:ఖములను భరించుటకు సిద్ధమైపోయిరి."

(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 277, ఎడిషన్ 1985)

అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిం ఈ స్థానమును ప్రతి అహ్మది గుర్తుంచుకోవలెను. మనము అనుచరుల జీవిత చరిత్రను పఠించినప్పుడు, వారి ఆచరణలను గూర్చి అవగాహనను పెంచుకున్నప్పుడు వారి స్థానము, స్థాయి మన ముందుకు క్రొత్త కోణంలో వచ్చును. వారి ఈ స్థాయి, వారి జీవితం, వారి ఆదర్శం, వారి సత్కార్యములు, వారి వినయ విధేయతలు,వారి ఆరాధనల ప్రామాణికములు అన్నియు మనకు ఆదర్శవంతముగా నిలువవలెను. అంతేగాకా వాటిని తమ జీవితభాగముగా మలుచుకోవలెను. నేనిప్పుడు కొందరు అనుచరుల జీవిత ఘట్టములను ప్రస్తావింతును.

అబూదజానా అన్సారి నామము గల అనుచరులు ఒకరు ఉండిరి. ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వలస రాకముందే వారు ఇస్లాంను స్వీకరించిరి. వీరు మదీనా వాస్తవ్యులు. బదర్ యుద్ధములో పాల్గొని గొప్ప ధైర్య సాహసాలను కూడ ప్రదర్శించిరి. ఒహద్ యుద్ధములో పాల్గొను అనుగ్రహము కూడ వీరికి లభించెను. యుద్ధ ఫలితములు మారిన తరువాత అనగా ముందుగా ముసల్మానులు విజయము పొందుచూ, ఆ తరువాత ఒక ప్రాంతమును వదిలివేయడం వలన ఏర్పడిన పరిణామాల వలన అవిశ్వాసులు ఒక్కసారిగా వెనుకనుండి దాడి చేసిరి. ఫలితముగా యుద్ధ ప్రణాళిక అంతయు ముసల్మానలకు వ్యతిరేకముగా మారింది. ఫలితముగా ఆ విజయము అపజయముగా మారిపోయింది. ఆ సమయంలో కూడ ఆం

హ॥జ్రత్ సల్లల్లాహి వసల్లం చుట్టు మిగిలిన అనుచరులలో వీరు కూడ ఉండిరి. ఆ౦ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను రక్షించుటలో వీరు తీవ్రగాయాలపాలైరి. అయినను వీరు వెనుకడుగు వేయలేదు.

(సీరత్ సహాబా సంపుటి 3, పుట 207హ॥జ్రత్ అబూ దజాన అన్సారి (ర) ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి 2004)

ఉల్లేఖనంలో వీరిని గూర్చి ఈ కథనము కూడ గలదు. ఒకసారి ఆ౦ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఖడ్గమును పైకెత్తి నేడు దీని హక్కును ఎవరు నెరవేర్చగలరని ప్రశ్నించగా హ॥జ్రత్ అబూదజానా అన్సారి ముందుకు వచ్చిరి. నేడు ఈ ఖడ్గముపు హక్కును నేను నెరవేర్చదనని వాగ్దానము చేయుచున్నానని విన్నవించుకొనిరి. ఆ౦ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఉత్తేజంను చూసి వారికి ఖడ్గమును అప్పగించిరి. మరల వారు రెండవసారి ధైర్యం చేసి ఇలా ప్రశ్నించిరి, ఓ రసూలుల్లాహ్ ఖడ్గపు హక్కును ఏ విధముగా నెరవేర్చాలి?. అందుకు ఆ౦ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ఖడ్గము ఏ ముసల్మాను రక్తంను చిందించదు. రెండవది ఏ శత్రువును కూడ ఈ ఖడ్గము నుండి తప్పించుకోని పోలేదు.'"

(సహి ముస్లిం కితాబుల్ ఫజాయిల్ అస్సహాబ బాబ్ మిన్ ఫజల్ అబూదజాన (ర) హదీస్ 6353).

అవిశ్వాస శత్రువు, శత్రుత్వంను ప్రదర్శించు అవిశ్వాసుడు, ఇస్లాంకు వ్యతిరేకముగా యుద్ధం చేయువారికి వ్యతిరేకముగా ఉపయోగించవలెను. అప్పుడు వారు ఆ ఖడ్గమును తీసుకొని ఎంతో గర్వముగా, హుందాతనముతో యుద్ధ మైదానములోకి వెళ్ళేను, వారి ఈ ప్రవర్తనను చూసి ఆ౦ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సాధారణ స్థితిలో ఈ విధముగా నడుచుకోవడంను అల్లాహ్ తాలా ఇష్టపడదు. కాని నేడు యుద్ధము నందు అబూదజానా గర్వముతో నడిచే విధానము అల్లాహ్ తాలాకు ఎంతో ఇష్టంను కల్గించింది.

(అసదుల్ ఘాబా, సంపుటి6, పుట 93, అబూదజాన ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 1996)

యమామ యుద్ధములో ముసల్మా కజ్జాబ్‌కు వ్యతిరేకముగా యుద్ధము చేయుచుండగా వీరు అమరులైరి. లోపలి నుండి మూసివేయబడిన కోట తలుపులు తెరుచుటకు వీరు ఒక ప్రణాళిక రచించిరి. నన్ను గోడపై నుండి లోపలికి విసిరివేయమని వారు తమ మిత్రులతో అనిరి. పెద్ద ఎత్తైన కోట అది. ఇలా వారిని విసిరివేయడంతో లోపల పడినప్పుడు వారి కాలు విరిగెను. అయినను చాలా వీరత్వమును ప్రదర్శించి యుద్ధము చేయుచు కోట తలుపులు తెరచిరి. తద్వారా ముస్లిములు లోనికి ప్రవేశించిరి. ఎంతో ధైర్యసహాసాలను ప్రదర్శిస్తూ వీరు యుద్ధం చేసిరి. కాని ఈ విధముగా యుద్ధము చేయుచూ వీరు అమరులైరి.

(అసదుల్ ఘాబా సంపుటి 2, పుట 551)

ఒకసారి వారు అనారోగ్యమునకు గురి అయినప్పుడు తమ మిత్రులతో ఇలా అనిరి. బహుశా నా రెండు కర్మలు అల్లాహ్ తాలాకు ఇష్టం కలుగవచ్చును. మొదటిది నేను ఎప్పుడు వ్యర్థ మాటాలు మాట్లాడలేదు. ఇతరులను గూర్చి చెడుగా మాట్లాడలేదు. ఒకరు లేని సమయంలో వారిని గూర్చి ఎన్నడు తప్పుగా మాట్లాడలేదు. రెండవది ఏ ముసల్మాను గురించి నా హృదయంలో ఈర్ష్య, అసూయ లేదు.

(అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅది సంపుటి 3, పుట 420 బాబ్ అబూదజాన (ర) ప్రచురణ దారుల్ కుతుబ్ల్ ఇల్మియతు 1990)

హ॥జ్రత్ ముహమ్మద్ ముసల్లమ ఆరంభ అన్సారీ ముస్లింలలో ఒకరు. చాలా వీరులైన మానవులు. ఒహద్ యుద్ధములో ముహమ్మద్ బిన్ ముసల్లమ స్థిరత్వముతో ఆ౦ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట నిలిచిరి. అంతేగాకా ఆ౦ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వీరని గూర్చి చేసిన ఒక భవిష్యవాణి కూడ వీరు పూర్తి చేసిరి. అదేమనగా ఆ౦ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భమున వారికి తమ ఖడ్గము అందించుచు ఇట్లనిరి. అన్యారాధకులతో మీకు యుద్ధము ఏర్పడినప్పుడు ఈ ఖడ్గముతో నీవు యుద్ధము చేయుము. ముస్లిములు పరస్పరం యుద్ధము చేయునప్పుడు ఈ ఖడ్గమును విరిచివేసి. నీతో మరొకరు యుద్ధము చేయనంత వరకు లేదా మరణం వచ్చునంత వరకు ఇంట్లో కూర్చొనుము.

వీరు హుజూర్ (స) ఉపదేశమును తూచ తప్పక పాటించిరి. హ॥జ్రత్ ఉస్మాన్ (ర) అమరులైన తరువాత ఆ ఖడ్గమును విరిచి వేసిరి. కలపతో ఒక ఖడ్గము సిద్ధము చేసుకొని ఎల్లప్పుడు తనతో ఉంచుకునేవారు. దీని వలన నీకు ఏం ప్రయోజనం కల్గుతుందని కొందరు ప్రశ్నించగా, దీని వలన ఇతరులలో భయం నెలకొనును, మరియు ఆ సమయం నుండి ఇనుముతో చేసిన ఖడ్గమును వెంట ఉంచుకోకూడదని ఆ౦ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన ఉపదేశమును పాటించినవాడిని అగుదును. ఈ కర్రతో చేసిన ఖడ్గం ఎవరికి నష్టం కలిగించదు. కొందరు అనుచరులు ఇట్లనిరి. హ॥జ్రత్ ఉస్మాన్ (ర) అమరులైన తరువాత ముస్లింలలో విభేదములు అధికమయ్యేను. కాని ముహమ్మద్ బిన్ ముసల్లమపై వాటి ప్రభావము ఏమాత్రం పడలేదు. మోసపూరిత జీవితము నుండి తమను తాము రక్షించుకొనుటకు వారు ఒక విశాల అటవి మైదానంలో గూడారం వేసుకొని ఒంటరి జీవితమును కొనసాగించిరి. ఈ విభేదాలు సమసిపోనంత వరకు నేను ఇలాంటి జీవితమునే కొనసాగించెదనని వారు సమాధానం ఇచ్చేవారు.

(తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 338-340)

ధర్మమును అంతము చేయుటకు దాడి చేసే అన్యారాధకులతో యుద్ధము చేయమని ఆ౦ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించినందున వారు యుద్ధము చేసిరి. ముస్లిములు ఈ ఆదేశమును పాటించినంత వరకు వారికి శక్తి ఉండెను. వారు విజయమును సాధించిరి. కాని పరస్పర యుద్ధములు ప్రారంభమైనప్పుడు, దాంబికుల మాటలు నమ్మి ఒకరు మరొకరి తలలు నరకడం ప్రారంభించినప్పుడు, ప్రభుత్వములు నడిచినవి కాని ఐక్యత లేకుండెను. అనంతరం క్రమేణ ప్రభుత్వములు కూడ బలహీనమైపోయినవి. నేడు ముస్లిములలో పరస్పర విభేదాలు అధికమైనట్లు మనము చూడవచ్చును. అంధాకార కాలము తరువాత కాంతి కాలము వచ్చును. అనగా మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలము వచ్చినప్పుడు మసీహ్ మౌవూద్‌ను నమ్మవలెను. జమాఅత్‌తో కలసి ఉండుము. ఇందులోనే శుభము గలదు అనే ఆ౦ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక భవిష్యవాణి కూడ గలదు. కాని ఆ వచ్చిన వారిని నమ్మకుండా ముస్లిములు తమ దేశాలలో పరస్పరం రక్తపాతమునకు పాల్పడుచున్నారు. దీని కారణముగానే నేడు ముస్లిమేతరులు ఆచరణాత్మకముగా ముస్లింలను పాలిస్తున్నారు.

హ॥జ్రత్ ముహమ్మద్ బిన్ ముసల్మా గారు సలహాదారుడిగా, విధేయుడిగా నడుచుకున్న ఎన్నో ఉదాహరణలు కూడ మనకు లభించును. అందుకోసం ఖలీఫాలు వారిని చాలా నమ్మేవారు. ప్రత్యేకించి హ॥జ్రత్ ఉమర్ (ర) మరియు హ॥జ్రత్ ఉస్మాన్ (ర) వారికి కొన్ని చాలా ముఖ్యమైన బాధ్యతలను అప్పగించేవారు. ఎన్నో కార్యక్రమాలను వారికి అప్పగించిరి. కొన్ని సందర్భాలలో నియమితులపై ఏదేని ఫిర్యాదు అందినచో, ఇస్లామీయ వ్యవస్థను కొనసాగించుటకు వివిధ కార్యక్రమములపై కొందరిని నియమించడం జరిగింది. వారిని గూర్చి ఇతర దేశాల నుండి , ఇతర ప్రాంతాల నుండి ఫిర్యాదులు వచ్చినచో హ॥జ్రత్ ఉమర్ (ర) వాటి వాస్తవానికి తెలుసుకొనుటకు హ॥జ్రత్ ముహమ్మద్ బిన్ ముసల్మాను పంపెవారు.

(అత్తబుకాతుల్ కుబ్రా, లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 47)

మరొక అదృష్టవంతులైన ఆరంభ అనుచరులు హ॥జ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి కూడ ఉండిరి. మదీనాలో ఆరంభకాలంలో ఆ౦ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఆతిథ్యమిచ్చే అనుగ్రహము వీరికి లభించెను. ఆ౦ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఇంట్లో బస చేసినచో చాలా బాగుండునని ప్రతి ఒక్కరు భావించేవారు. ఆ సమయంలో అందరు ఈ కోరికనే వెల్లడించేవారు, సేవ చేసుకొను అవకాశమును కల్పించమని విన్న వించుకునేవారు. అందుకు ఆ౦ హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నా ఒంటెను వదిలి పెట్టండి, అది అల్లాహ్ తాలా ఆదేశానుసారం ఎక్కడ కూర్చుండునో అక్కడే నేను బస చేయుదునని తెల్పిరి. అబూ అయ్యూబ్ అన్సారి అదృష్టం కొలది ఒంటే వారి ఇంటి ముందే కూర్చున్నది. అయినా కూడ ప్రజలు సంతృప్తి చెందలేదు. మా గృహము సమీపంలోనే ఉన్నది, కావున మా గృహములోనే విడిది చేయగలరని ప్రాధేయపడిరి. అందువలన హుజూర్ (స) చిట్టి వేసిరి. ఆ చిట్టిలో కూడ హ॥జ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి గారి పేరే వచ్చినది.

(అత్తబుకాతుల్ కుబ్రాలి లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 183)

వారి గృహములోనే ఆం హ|్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం బస చేసిరి. వారిది రెండంతస్థుల భవనము. పై అంతస్థులో అబూ అయ్యూబ్ అన్సారి ఉండేవారు. క్రింది భాగము ఆం హ|్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అప్పగించిరి. అక్కడ బస చేయుచున్న సమయంలో జరిగిన ఘటన కూడ ఒకటి గలదు. వీరు పై అంతస్థులో ఉండేవారు. వారు నీళ్ళు నిల్వ చేసుకున్న ఒక కుండా లేదా మరో మట్టి పాత్ర రాత్రివేళ పగిలిపోయింది. మట్టి పాత్రలను ఉపయోగించేవారు. కాల్చిన మట్టి పాత్రలలో నీటిని నిల్వ చేసుకునేవారు. నేడు కూడ మూడవ ప్రపంచ దేశాలలో పేద దేశాలలో, పాకిస్తాన్, ఆఫ్రికా వంటి దేశాలలో ఈ పాత్రలలో నేటికి నీటిని నిల్వ చేయడం జరుగుతుంది. మొత్తానికి అది పగిలి పోయింది. అబూ అయ్యూబ్ (ర) మరియు వారి శ్రీమతి రాత్రివేళయంతయు నేలను తమ దుస్తువులతో తడి ఆర్పడంలోనే గడపడం జరిగింది. మరుసటి వారు ఆం హ|్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు రాత్రి చోటు చేసుకున్న ఘటనను వివరించి, హుజూర్‌ను పై అంతస్థులో ఉండమని వేడుకొనిరి. ఆం హ|్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి అభ్యర్థనను స్వీకరించిరి. సుమారు 6,7 నెలల వరకు ఆం హ|్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి గృహములోనే నివాసముండిరి. ఆతిథ్య హక్కును కూడ వారు గొప్పగా చెల్లించుటకు కృషి చేసిరి. ఆం హ|్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం భుజించిన తరువాత మిగిలిన ఆహారమును వీరు భుజించేవారు. మిగిలిన ఆహారములో ఆం హ|్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేతి వ్రేళ్ళ గుర్తులు ఉన్నచోట నుండి వారు తినేవారు. ఒకరోజు వారికి ఆం హ|్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వ్రేళి గుర్తులు వారికి కనిపించలేదు. హుజూర్ (స) భోజనం చేసినట్లు కనిపించలేదు. వెంటనే వారు ఆం హ|్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొని ఈ రోజు మీరు భోజనం చేసినట్లు లేరు అని తెలుసుకోగా, ఆం హ|్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం నేను భోజనం చేయుచుండగా అల్లం వెల్లుల్లి తగిలినవి, నాకు అవి ఇష్టం లేదు. అందుకోసమే నేను భోజనం చేయలేదని తెల్పిరి. అందుకు ఏ వస్తువులను ఆం హుజూర్ సల్లల్లాహు ఇష్టపడడం లేదో వాటిని నేను కూడ ఇష్టపడను అని వాటిని ఉపయోగించడం వదిలి వేసిరి. ప్రేమానురాగ, అభిమాన విచిత్ర కథనములివి.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 7, పుట 781 హదీస్ 23966)

హ|్రజత్ అబూ అయ్యూబ్ అన్సారి అన్ని యుద్ధాలలో పాల్గొనిరి.

(అత్తబ్‌కాతుల్ కుబ్రా లి ఇబ్నే జఅద్ సంపుటి 1, పుట 183)

ఖైబర్ యుద్ధములో యూదుల నాయకుడు మరణించిన తరువాత అతని కూతురు సఫియ్యను ఆం హ|్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వివాహము చేసుకొనిరి. రెండవ రోజు ఉదయం ఆం హ|్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ చదువించుటకు బయటికి రాగా అబూ అయ్యూబ్ అన్సారి కాపలా కొరకు నిలిచి ఉండిరి. నీ వెందుకు కాపలా నిలబడినావని ఆం హ|్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అడుగగా, హ|్రజత్ సఫియ్యా సమీప బంధువులకు మన ద్వారా నష్టము వాటిల్లెను. కొందరు హతమైనారు. కావున ఏదేని హాని తలపెట్టుటకు గాని, ప్రతీకారము తీసుకొనుటకు ఎవరైనా రావచ్చుననే ఆలోచన నాకు కలిగెను. అందుకే నేను కాపలాకు ఉన్నానని సమాధానం ఇచ్చిరి. ఆం హ|్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి కొరకు ఇట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్!, రాతంత్రా నా రక్షణ కొరకు ఇతడు నిలచినట్లు నీవు అబూ అయ్యూబ్‌ను ఎల్లప్పుడు నీ రక్షణలో ఉంచుకొనుము.

ఆం హ|్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కిస్తన్‌తియాను గూర్చి చేసిన భవిష్యవాణిని తన కనులారా చూడడం కోసం వృద్ధాప్యం ఆవహించినను హ|్రజత్ అబూఅయ్యూబ్ (ర) రోమ్ తలపెట్టిన యుద్ధంలో కూడ పాల్గొనిరి. మొత్తానికి ఆ సమయంలో వారు అనారోగ్యమునకు గురి అయినారు. వారిని నీ చివరి కోరిక ఏమిటని ప్రశ్నించినప్పుడు వారు ముస్లిములందరికి సలాములు తెల్పమని కోరిరి. అంతేగాకుండా తన సమాధిని శత్రువుల ప్రాంతములో ఎంత దూరం ప్రయాణించగలరో అంత దూరం ప్రయాణించి సమాధి చేయమని కోరిరి. ఆదే విధముగా వారు మరణించిన తరువాత ఆ రాత్రివేళలోనే వారి పార్థివ దేహాన్ని శత్రువుల ప్రాంతములో తీసుకపోవలసినంత దూరం తీసుకెళ్ళి సమాధి గావించిరి. టర్కీలో నేటికి వారి సమాధి గలదు. చూపరులు మరియు కొన్ని కథనముల ప్రకారం కొందరు దురాచారములను కూడ వారి సమాధి పట్ల పాటించసాగిరి. వారి సమాధి నుండి వేడుకోవడం జరుగుతుంది. వారిని వేడుకొనరు, కాని వారి సమాధి వద్ద చేసిన దుఆలు తప్పక ఆమోదించబడతాయి.

(సీరతుల్ హల్బియతు సంపుటి 3, పుట 65 ఖైబర్ యుద్ధం, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియతు బెహరూత్ 2002)

మొత్తానికి తరువాత కాలంలో వీటిని కథలుగా కూడ చెప్పుకోవడం జరుగుతుంది. ఆం హ|్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి రక్షన, శాంతి కొరకు దుఆ చేసిన ఫలితము ఇట్లు వెలువడెను. వారు అనేక యుద్ధములలో పాల్గొనిరి. ప్రతి చోట విజయముతో తిరిగి వచ్చిరి. చాలా సుదీర్ఘ జీవితంను పొందిరి. ఆం హ|్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరో అనుచరుడు అరబ్‌లో ప్రఖ్యాత కవి అయిన హ|్రజత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహా కూడ ఉండిరి. ప్రవక్త కవి బిరుదుతో ఖ్యాతి చెందిరి. ( సీరతు సహాబా సంపుటి 3, పుట 409, ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి 2004)

బదర్ యుద్ధము తరువాత విజయ వార్త మదీనాలో అందించిన వారు కూడ వీరే.

హ|్రజత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ గారికి ఆం హ|్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అభిమానం, ప్రేమా, గౌరవపూర్విత సంఘటనలు ఒకచోట ఈ విధముగా కూడ లభించును. ఉర్వ ఇట్లు ఉల్లేఖించిరి. హ|్రజత్ ఉసామ బిన్ జైద్ వారికి ఇలా తెల్పిరి. ఆం హ|్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గాడిదపై ప్రయాణం చేయుచుండిరి. ఆ గాడిద వీపు ఒక మందమైన వస్త్రము ఉండెను. దాని క్రింది భాగములో ఫిదక్ నుండి తెచ్చిన వస్త్రము కూడ ఉండెను. హుజూర్ (స) తమ వెనుక హ|్రజత్ ఉసామాను కూర్చోబెట్టుకునిరి. వారు (స) హ|్రజత్ సఅద్ బిన్ ఉబేదా ను పరామర్శించుటకు బనూ హారిస్ బిన్ ఖజ్‌రజ్ జాతి వద్దకు వెళ్ళిరి. ఇది బదర్ యుద్ధము కన్న ముందు జరిగిన ఘటణ. ఆం హ|్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సమావేశము వద్ద నుండి వెళ్ళుచుండిరి. అందులో ముస్లిములు, అన్యారాధకులు, యూదులు కలసి మెలసి కూర్చొని ఉండిరి. ఆ సమావేశములో అబ్దుల్లాహ్ బిన్ ఉబైయి మరియు హ|్రజత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహా కూడ ఉండిరి. వారు సమావేశ సమీపమునకు రాగా స్వారి వలన కొంత దుమ్ము దూళి లేచెను. అబ్దుల్లాహ్ బిన్ ఉబై తమ చాదరుతో ముక్క మూసుకొని, మాపై దుమ్ము వేయకుమని అనెను. ఆం హ|్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి అస్సలాము అలైకుం తెలిపి, గాడిదాపై నుండి క్రిందికి దిగి వచ్చి వారిని అల్లాహ్ తాలా వైపు ఆహ్వానించిరి. వారికి ఖుర్ఆన్ వినిపించిరి. అబ్దుల్లాహ్ బిన్ ఉబైయ్ ఓ మానవుడా? ఇది మంచిది కాదు. నీవు చెప్పేది నిజమే అయినను, మా సమావేశములలో మాకు ఇబ్బంది కలిగించకుము. తమ గుడారము వైపు తిరిగి పొమ్ము. నీవద్దకు వచ్చిన వారికి తెలుపుమని చెప్పిరి. అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ కూడ అక్కడ కూర్చొని ఉండెను. వారిట్లనిరి. ఓ రసూలుల్లాహ్! మీరు మా సమావేశములకు రాగలరు. మాకు ఆనందము కలుగును.

(సహి ముస్లిం కితాబుల్ జిహాద్, హదీస్ 4659)

వారి నాయకుడు ఏమి అంటాడో అనే భయం లేకుండా వారు తన కోరికను వెల్లడించిరి. ఆయా నాయకులు , ప్రాపంచీకులను లెక్క చేయకుండా

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహా ఇలా అనుట వారి అభిమానము. ప్రేమను సూచించును.

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజియల్లాహు అనుహ్ ఇట్లు ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాము అలైహి వసల్లం ఒక యుద్ధములో తమ అనుచరులను పంపిరి. వారిలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహా కూడ ఉండిరి. జుమా రోజు కావడంతో ఇతర అనుచరులు ఉదయం వెళ్ళిపోగా నేను జుమా నమాజ్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెనుక చదివిన తరువాత బయలుదేరి వారి వద్దకు చేరుకుంటానని వీరు భావించిరి. నమాజ్ తరువాత వారిని మస్జిద్‌లో చూసి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు నీ మిత్రులతో కలసి ఎందుకు వెళ్ళలేదు? అని ప్రశ్నించిరి. అందుకు వారు. ఓ రసూలుల్లాహ్! జుమా నమాజ్ హుజూర్ గారి వెనుక చదవాలని నాకు గట్టి కోరిక ఉండెను. కనుక హుజూర్ గారి జుమా ప్రంగం ఆలకించాలి అనే కోరిక విఫరీతముగా ఉండెను. అనంతరం బయలు దేరి వారి వద్దకు చేరుకుంటానని నేను భావించితినని సమాధానం ఇచ్చిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. భూమిలో ఉన్నదంతయు మీరు ఖర్చు చేసినను అజ్ఞానుసారం వేకువజామున బయలు దేరిన వారికి సమానముగా మీరు పుణ్యము పొందలేరు.

( సునన్ తిర్మిజి, అబువాబుల్ జుమా, బాబ్ మా జాఆ ఫి సఫరి యౌముల్ జుమఅత్ హదీస్ 527)

ఇక్కడ విధేయతను ప్రదర్శించడం తప్పనిసరి. అనంతరం కథనములో ఇట్లు గలదు. ఏదేని యుద్ధము లేదా కార్యమునకు వెళ్ళదలచినచో అందరికన్న ముందు సైన్యంలో వారు చేరేవారు. అందరి తరువాత మదీనా తిరిగి వచ్చేవారు.

( అసదుల్ ఘాబా సంపుటి 3, పుట 236)

మరోక కథనములో ఇట్లు గలదు. హజ్రత్ ఉర్వ బిన్ జుబైర్ ఆ కథనమును ఇలా ఉల్లేఖించిరి. మౌతా యుద్ధములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హరజత్ జైద్ బిన్ హారీస్ సైన్యాధికారిగా చేసి ఇట్లనిరి. వీరు అమరులైనచో హజ్రత్ జాఫర్ బిన్ అబూ తాలిబ్ నాయకత్వం వహించెదరు, ఒకవేళ వారు అమరులైనచో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహా నయకత్వంను వహింతురు. అబ్దుల్లాహ్ కూడ మరణించినచో ముస్లిములు తమ కిష్టమైన వ్యక్తిని నాయకునిగా ఎన్నుకొనవచ్చును. ఈ సైన్యము బయలు దేరే సమయము వచ్చినప్పుడు అబ్దుల్లాహ్ బిన్ రవాహా ఏడ్వసాగిరి. మీరెందుకు ఏడ్చుచున్నారని ప్రజలడుగగా, అల్లాహ్ ప్రమాణము! నాకు ప్రపంచము పట్ల ప్రేమ అస్సలు లేదు. కాని ఈ సూక్తి **వ ఇన్ మిన్‌కుం ఇల్లా వారిదుహా కాన అలా రబ్బిక హతమన్ మఖ్జియాన్** ( మరియం: 72) ప్రకారం ప్రతి వ్యక్తి ఒకసారి తప్పక నిప్పులో ప్రవేశించునని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పినట్లు నేను విన్నాను. నిటారు వంతెన దాటిన తరువాత నా పరిస్థితి ఎలా ఉండునో నాకు తెలియదు.

(అసదుల్ ఘాబా, సంపుటి3, పుట 237)

అల్లాహ్ తాలాతో భయపడే వారి గురించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మంచి వార్త అందించిన విషయము కూడ తెలియును. మౌతా యుద్ధము సైన్యాధికారులు స్వర్గములో స్వర్ణ సింహాసనములను అధిష్టించినట్లు నేను చూచితినని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి.

(అసదుల్ ఘాబా, సంపుటి3, పుట 238)

వీరు తమ జీవిత పరమార్థమును పొందిరి. వారి వీరమరణపు అభిమానం వారి ఒక పద్య సూక్తి ద్వారా మనకు ఇలా తెలుస్తుంది. దాని అర్థం ఇలా గలదు. ఎన్నో బాణాలు, బల్లెములు నాకు తగిలి, నా ఉపరితిత్తుల నుండి నా కాలేయంను చీల్చుచూ బయటకు వెళ్ళినచో ఎంత బాగుండును. దేవుని సన్నిధిలో నా వీరమరణం స్వీకరించబడినచో ఎంత బాగుండును. ప్రజలు నా సమాధి నుండి వెళ్ళుచున్నప్పుడు అల్లాహ్ ఇతనికి మంచి చేయుగాకా! ఇతడు ఎంతటి యుద్ధవీరుడో అని దుఆ చేసినచో ఎంత బాగుండును. మౌతా యుద్ధంలో వీరు వీరమరణం పొందిరి. అందుకు చెందిన కొన్ని విషయాలు ఈ విధముగా గలవు. మౌతా ప్రాంతానికి చేరుకున్న తరువాత ద్రోహులు ముసల్మానులకు వ్యతిరేకముగా రోమ్ చక్రవర్తి హరికిల్‌ను సహాయమును యాచించిరి. అందుకు అతడు రెండు లక్షల సైన్యాన్ని ముసల్మానులకు వ్యతిరేకముగా యుద్ధము చేయుటకు పంపెను. ఆ సమయంలో ముసల్మాను నాయకులు, సైన్యాధికారులు శత్రువు సైన్యం చాలా అధికముగా ఉన్నదని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వర్తమానం పంపాలని లేదా ఆం హజ్రత్ సల్లల్లాహు ఉపదేశములను తూచ తప్పక పాటించాలని సలహాలు తీసుకోసాగిరి. ఆ సమయంలో అబ్దుల్లాహ్ బిన్ రవాహా ముసల్మానుల మనోధైర్యంను ఎంతగానో హెచ్చించిరి. వారి కవిత్వం ఈ విషయంలో చాలా ప్రయోజనం చేకూర్చింది. ఫలితముగా ముసల్మానుల 3వేల మందితో కూడిన సైన్యం రెండు లక్షల సైన్యంతో పోరాడుటకు కథం తొక్కింది.

(అసదుల్ ఘాబా, సంపుటి3, పుట 237)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహా యొక్క వీరమరణపు కోరికను గూర్చి హజ్రత్ జైద్ బిన్ అర్కమ్ ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహా నన్ను తన ఒంటెపై కూర్చోబెట్టుకొని మౌతా యుద్ధమునకు తీసుకవెళ్లెను. జైద్ బిన్ అర్కమ్‌ను హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహా ఒక అనాథగా స్వీకరించి వారిని పెంచి పోషించసాగిరి. వారికి విద్యా బుద్ధులు నేర్పించిరి. మరల వారిట్లు తెల్పిరి. ఒకరోజు రాత్రి వారు ఒక పంక్తిని చదువుచుండగా నేను విన్నాను. అందులో వారి కుటుంబ సభ్యులను గుర్తుచేసుకుంటూ పాడిరి. ఇకపై నేనెప్పుడు తిరిగి నా ఇంటికి వెళ్ళను. ఎంతో ఆనందముతో ఆ పంక్తిని పదే పదే పాడసాగిరి. అందులో అబ్దుల్లాహ్ బిన్ రవాహా తన కుటుంబ సభ్యులను ఉద్దేశించి ఇలా పాడాసాగిరి. గురువారం రాత్రి మీరు యుద్ధం కొరకు నా ఒంటేను ముస్తాబ్ చేసిరి. చివరి సారిగా నా సమీపంనకు వచ్చినప్పుడు నీ ముఖము ఎంత సౌందర్యము, ఎంత సౌభాగ్యముగా విరజిల్లుచుండెను. నాలో ఏ లోపము, చెడు లేదు. కాని నేను యుద్ధ మైదానంనకు చేరుకున్నాను. ఇక్కడి నుండి తిరిగి నేను ఎన్నడు నీ వద్దకు రాలేకపోవుదును. ఒకరకముగా చూసినచో ఇలా వారు వారి కుటుంబ సభ్యులకు పరోక్షముగా వీడుకోలు తెలుపసాగిరి. చిన్న వయస్సుగల జైద్ వారి ఈ పద్యమును విని రోదించసాగిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ వారి రోధనను చూసి వారిని హెచ్చరించిరి. ఓ తెలివి తక్కువవాడా! అల్లాహ్ తాలా నాకు వీరమరణంను ప్రసాదించును. ఇందుకు నీకు వాటిల్లేనష్టము ఏమిటి?. నీవు నా ఒంటేపై కూర్చోని ఎంతో విశ్రాంతిగా తిరిగి ఇంటికి వెళ్ళెదవు.

(అసదుల్ ఘాబా, సంపుటి3, పుట 237)

యుద్ధమైదానంలో అబ్దుల్లాహ్ బిన్ రవాహా విరోచితముగా పోరాడిరి. హజ్రత్ నుఅమాన్(ర) బిన్ బషీర్ ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ జాఫర్ వీరమరణం పొందిన సమయంలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహా సైన్యంలో ఒక మూలకు


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

ఉండిరి. సైనికులు వారిని పిలిచిరి. అప్పుడు వారు తమను తాము ఉద్దేశిస్తూఈ పద్యమును పాడుచూ ముందుకు రాసాగిరి. వాటి అనువాదం ఈ విధముగా గలదు. ఓ నా మనస్సా!, ప్రాణం సమర్పించునంతగా నీవు యుద్ధంలో పోరాడలేవా?. మరణపు చెరువులో నీవు ప్రవేశించావు. వీరమరణం పొందాలనే నీ కోరిక నెరవేరే సమయం ఆసన్నమైనది. ఇప్పుడు ప్రాణాన్ని అర్పించినచో బహుశా నీ తుది ఫలితము బాగుండును.

ముస్అబ్ బిన్ షైబా ఇట్లనిరి. హజ్రత్ జైద్, హజ్రత్ జాఫర్ అమరులైనప్పుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ మైదానములో ముందుకు వచ్చిరి. వారికి బర్ఛి తగిలినప్పుడు వారి శరీరము నుండి రక్తము ఏరు ప్రవహించసాగెను. వారు తమ చేతులు ముందుకు చాపి రక్తము తీసుకొని తమ ముఖానికి రుద్దుకొనిరి. అనంతరం శత్రువుల, ముస్లింల వరసల మధ్య చేరుకొని పోరాడసాగిరి. అలా తుది శ్వాస వరకు సౌన్యాధికారిగా ముస్లిములను ప్రోత్సహించిరి. ఎంతో ప్రభావిత రూపంలో ముస్లిములను ఉత్సాహపరుస్తూ ముందుకు దూసుకెళ్తూ తమ సహాయము కొరకు రండని పిలిచిరి. ఓ ముస్లిములారా! మీ సోదరుని శవము శత్రువుల ముందు ఉన్నది. ముందుకు కదలండి! తమ సోదరుని దారి నుండి శత్రువులను దూరం చేయండి, తరమి కొట్టండి!. అని పిలుపునిచ్చిరి. ఫలితముగా ముస్లిములు శత్రువులపై భారి ఎత్తులో వరసగా దాడులు చేసిరి. అలా చివరి వరకు పోరాడుతూ హజ్రత్ అబ్దుల్లాహ్ అమరులైరి.

(అసదుల్ ఘాబా, సంపుటి 3, పుట 237-238)

వారి ఒక ప్రత్యేకత గురించి వారి విధవరాలైన శ్రీమతి వారి వీరమరణం తరువాత ఎంతో అందమైన సాక్ష్యమిచ్చిరి. వారి శ్రీమతికి మళ్ళీ వివాహం అయినప్పుడు వారి భర్త అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ గారి పావనమైన జీవితమును గూర్చి తెలుపమని అడుగగా వారు ఇలా తెల్పిరి. రెండు రకాతులు నఫిల్ నమాజ్ చదవనంత వరకు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ ఇంటి నుండి బయటకు వెళ్ళేవారు కాదు. అదే విధముగా బయటి నుండి ఇంటికి వచ్చినప్పుడు కూడ మొదట వజూ చేసుకొని రెండు రకాతుల నమాజ్ చదివేవారు.

(అల్ అసాబతు ఫి త్తమీజి సంపుటి 4, పుట 74, అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ )

వీరు క్షణక్షణం, అనుక్షణం అల్లాహ్‌ను తలచుకునేవారు. వారి విధేయతతో కూడిన ప్రామాణికము మనకు ఈ విధముగా తెలుస్తుంది. హజ్రత్ అబూలైల ఇట్లనిరి. ఒకసారి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖుత్బా ప్రసంగిస్తూ ప్రజలారా! కూర్చొండని ఆదేశించిరి. ఖుత్బా వినుటకు హరజత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ బయట నుండి ఖుత్బా వినుటకు మస్జిద్‌కు వచ్చుచుండిరి. వారక్కడే కూర్చొనిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారినుద్దేశించి ఇట్లనిరి. **జాదకల్లాహు హిరసన్ అలా తవాఇయతిల్లాహి వ తవాఇయతిర్రసూలిహి.** అనగా ఓ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్! అల్లాహ్ అతని ప్రవక్త పట్ల విధేయత గల నీ స్ఫూర్తిని అల్లాహ్ తాలా మరింత పెంచునుగాకా!.

ధార్మిక విషయాలు సంభాషించడం, ధార్మిక సమావేశాలు ఏర్పాటు చేయడం, భావంగల సంభాషణలు చేయుట, ఒకరి మరొకరి హక్కులను నెరవేర్చు విషయంలో వారి ప్రామాణిక స్థాయి ఏ విధముగా ఉన్నదో, తెలుసుకొనుటకు హజ్రత్ అబూదర్దా (ర) ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ గుర్తుకు రాని ఒక్కరోజు కూడ నాపై రాలేదు. ఈ విషయంలో నేను అల్లాహ్ శరను కోరుచున్నాను. ప్రతిరోజు వారు నాకు గుర్తుకు వచ్చేవారు. అందుకు కారణం వారి ప్రత్యేకత అనగా హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ ప్రత్యేకత. వారిని నేను ఎప్పుడు కలిసినను ఒకవేళ వారు నా వెనుక నుండి వచ్చుచున్నచో వారి చేతిని నా భుజముపై వేసేవారు, ఒకవేళ ముందు నుండి వచ్చుచున్నచో వారి చేతినినా ఛాతిపై వేసి ఓ అబూదర్దా ఇటు రమ్ము! కొంది సేపు కూర్చోని మన విశ్వాసంను పటిష్టం చేసుకుందాము అని పిలుచేవారు. ఆ తరువాత ఇరువరం కలసి కూర్చునేవారము, వీలు కల్గినంత సేపు అల్లాహ్‌ను సుత్తించుచు ఉండేవారము. ఆ తరువాత ఓ అబూ దర్దా! ఇది విశ్వాసము భేటి అని తెలిపేవారు.


(అసదుల్ ఘాబ సంపుటి 3, పుట 236)

ఆ విశ్వాసపు భేటిలు నిర్వహించేవారు చూపిన నడవడిక మనకు ఒక ఆదర్శం. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి సంభాషణలను, వారి భేటిలను గూర్చి ఏ విధముగా ప్రశంసించేవారో తెల్పుచూ హజ్రత్ అనస్ (ర) ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్‌కు ఉన్న అలవాటు ఏమిటనగావారు ఏ అనుచరుడినైన కలసినచో వారిని **తఆల నుఅమినుబి రబ్బినా సఅతన్** రండి కొంత సమయం వరకు మన సంరక్షకున్ని స్మరించుకుందాము అని ప్రోత్సహించేవారు. ఒకరోజు వారు ఈ విషయాన్నే ఒక వ్యక్తితో అనగా అతడు ఆగ్రహంను ప్రదర్శించెను. వెంటనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని ఓ రసూలుల్లాహ్ బిన్ రవాహ్ వ్యవహారమును పరీక్షించండి. వీరు మీపై విశ్వాసాన్ని తీసుకరావాడాన్ని వేరుచేస్తూ స్వయముగా విశ్వాసపు ఆహ్వానంను ఇచ్చుచున్నారు అని ఫిర్యాదు చేసెను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవచ్చిరి. యర్హముల్లాహ్ ఇబ్ను రవాహ్ అనగా అల్లాహ్ తాలా అబ్దుల్లాహ్ బిన్ రవాహ్‌ను కరుణించు గాకా!. వారు దేవదూతలు గర్వముగా చెప్పుకునే భేటిలను ఇష్టపడుతారు.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 4, పుట 676 హదీస్ 13832)

వారొక గొప్ప కవి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆస్థాన కవులలో కాబ్ బిన్ మాలిక్, హజ్రత్ హస్సాన్ బిన్ సాబిత్‌తో పాటు మూడవ ప్రముఖ కవిగా వీరు గుర్తించబడేవారు. వారి కవితలన్ని యుద్ధాలను గూర్చి పలికినవే. ముఅజముల్ షుఅరా రచయిత వారిని గూర్చి ఇలా వ్రాసిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ మూర్ఖత్వపు కాలంలో కూడ సుప్రసిద్ధ కవిగా పేరు గాంచిరి, వారికంటూ ఒక ప్రత్యేక స్థానమును ఏర్పర్చుకొనిరి. ఇస్లాం స్వీకరించిన తరువాత వారు ఆ స్థాయిని, గౌరవాన్ని నిలదొక్కుకొనిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ పలికిన ఒక పంక్తిని వారి గొప్ప పంక్తిగా భావించవచ్చును. ఆ పంక్తి వారి హృదయ భావమును మంచిగా తెల్పుచున్నది. హజ్రత్ అబ్దుల్లాహ్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుద్దేశించి ఇట్లనిరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద సత్యము, మంచి తనం ప్రకటించుటకు స్పష్టమైన , కాంతివంతమైన నిదర్శనములు లెకున్నను వారి ముఖమే వారి సత్యమునకు సరిపోవును. అది వారి సత్యమును ప్రకటించుచున్నది. వీరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వస్లలం నిజమైన ప్రేమికులు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖమును తిలకించి వారి సత్యమును గుర్తించిరి.

చరిత్రలో ఇద్దరు చిన్న వయస్సుగల సోదరుల ప్రస్తావన కూడ మనకు లభించును. వారు ఆశ్చర్యకర ధైర్యము కలిగి ఉండిరి. హజ్రత్ మఅజ్ బిన్ హారిస్ బిన్ రఫాఅత్ మరియు హజ్రత్ ముఔజ్ బిన్ హారిస్ బిన్ రఫాఅత్. బదర్ యుద్ధములో వీరు పాల్గొనిరి. అబూజహల్‌ను హతమార్చుటలో కూడ పాలుపంచుకొనిరి. బదర్ మైదానంలో తీవ్ర స్థాయిలో యుద్ధం జరుగుచున్నది. ముసల్మానుల ముందు వారి కన్న మూడు రెట్లు అధికము గల సైన్యం అన్ని రకాల యుద్ధసామాగ్రితో పోరాడుటకు సిద్ధముగా ఉన్నది. వారు ఇస్లాం పేరును





ఆనవాళ్ళు లేకుండా చేయాలనే లక్ష్యముతో యుద్ధానికి తలపడుచుండిరి. ముసల్మానులు పాపం సంఖ్య పరంగా కూడ తక్కువగానే ఉన్నారు. ఈ వృత్తాంతమునంతయు మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ గారు తమ రచన సీరతు ఖాతమున్నబియ్యీన్‌లో స్పష్టముగా వివరించారు. ముసల్మానులు పేదరికంతో, ఇతర ప్రాంతంలో తలదాచుకొనిరి. బాహ్యముగా చూసినచో మక్కా వారి ముందు ఈ ముసల్మానులు కేవలం కొన్ని క్షణాల వేట జంతువుల వలే ఉండిరి. కాని ఏకేశ్వరోవాదం మరియు ప్రవక్తృత్వపు అభిమానం, వారి భావాలు వారిని ఎంత దృఢముగా తీర్చిదిద్దినదనగా, ఆ సమయంలో ప్రపంచములో అంతకు మించిన మరోక విలువైన వస్తువేది లేనంతగా తీర్చిదిద్దినది. అది కేవలం విశ్వాసం మాత్రమే. వారి సజీవ విశ్వాసమే వారిలో ఒక అసాధారణమైన శక్తిని నింపింది. ఆ సమయంలో యుద్ధ మైదానంలో వారు ధార్మిక సేవకు చూపించిన ఉదాహారణ ప్రపంచ చరిత్రలో మరెక్కడ కనిపించదు. ప్రతి ఒక్కరు ఇతరులను మించి దైవ మార్గములతో తమ ప్రాణాలను అర్పించుటకు ఎంతో ఆత్రుతతో ఎదురు చుస్తున్నట్లు కనిపించుచుండిరి. అన్సారులలో గల ఉత్సాహం, స్వచ్ఛత ఎంత గొప్పగా ఉన్నదనగా, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజియల్లాహ్ అనుహు ఇట్లు ఉల్లేఖించిరి. యుద్ధము మెదలైనప్పుడు నేను నా కుడి ఎడమలను చూచుకుంటిని. అన్సారులలోని ఇద్దరు నవయువకులు నా ప్రక్కన నిలచి ఉన్నారు. వారిని చూసి నేను కాస్త నిరాశకు గురైతిని. ఇలాంటి యుద్ధములో కుడి ఎడమల వైపు ఉన్నవారి ప్రభావం చాలా వరకు మనపై పడుతుంది. ఎవరి కుడి ఎడుమలు పటిష్టముగా ఉండునో అతడే విరోచితముగా పోరడగలడు. మరల అబ్దుర్రహ్మాన్ ఇట్లనిరి. ఈ పిల్లలు నాకెలా రక్షణ కల్పిస్తారని నేను ఆలోచించుచుండగానే వారిలో ఒక బాలుడు నన్ను నెమ్మదిగా రెండవ వ్యక్తికి తెలియకూడదన్న గోప్యంగా పిలిచి ఇట్లడిగెను. పిన్నాన్న మక్కాలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను బాధ పెట్టిన అబూజహల్ ఎక్కడున్నాడు? అతన్ని హతమార్చుతానని లేదా అతన్ని హతమార్చుటలో ప్రాణాలర్పిస్తానని నేను అల్లాహ్ తాలాతో ప్రతిజ్ఞ చేసినానని తెలుపెను. నేను అతనికి సమాధాన మివ్వకముందే రెండవ వైపు నుండి కూడ బాలుడు ఇదే ప్రశ్న అడిగెను. నేను వారి సాహసమును చూసి ఆశ్చర్యమునకు గురి అయ్యాను. ఎందుకనగా అబూజహల్ సైన్యాధికారి. అతని నలువైపుల అనుభవజ్ఞులైన సైనికులుండిరి. చెయ్యితో సంజ్ఞ చేయుచు అతడే అబూజహల్ అని నేనంటిని. అబ్దుర్రహ్మాన్ ఇట్లనిరి. నేను సంజ్ఞ చేయగానే ఇద్దరు పిల్లలు పులల వలె వేగంగా దాడి చేస్తూ శత్రువులను చీల్చుతూ అక్కడికి చేరుకొని ఒక్కసారిగా మెరుపు దాడి చేయగా అబూజహల్ మరియు అతని అనుచరులు దిమ్మ దిరిగి చూడసాగిరి. క్షణాలలోనే అబూజహల్‌ను క్రింద పడవేసిరి. అక్రమ బిన్ అబూజహల్ కూడ తన తండ్రి వెంటనే ఉండెను. అయినా కూడ అతడు తన తండ్రిని రక్షించుకోలేక పోయెను. కాని మఅజ్‌పై వెనుక నుండి పూర్తి బలముతో దాడి చేయడం వలన అతడి కుడి చేయ్యి తెగిపోయి వ్రేలాడసాగెను. మఅజ్ అక్రమ్‌ను వెంబడించెను. కాని తప్పించుకొని పారిపోయెను. తెగిన చెయ్యి యుద్ధములో ఆటంకమును కల్గించుచున్ననదని భావించిన మఅజ్ దానిని గట్టిగా లాగి శరీరము నుండి వేరు చేసెను. ఆ తరువాత యుద్ధము చేసెను.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ రచయిత హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ ఎం.ఏ గారు పుట 362)

ఆ పిల్లలో విశ్వాస అభిమానముండెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రేమ ఉండెను. తద్వారా వారు అభయులైరి. ఇస్లాంను అంతమొందించదలచి, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను చాలా సంవత్సరాలుగా ఇబ్బంది పెట్టిన వ్యక్తిని మేము చంపాలని వారు కంకణం కట్టుకొనిరి. వీరు నేటి జిహాదిల వలే లేకుండిరి. వారు పిల్లలను, యువకులను తీసుకెళ్ళి ఇస్లాం కోసం యుద్ధం చేయమని గుండాలుగా మార్చుతున్నారు. వారి లక్ష్యము కేవలం ఒక్కటి మాత్రమే. అదేమనగా మేము వారి ప్రాంతాలను వదిలి వేసి వచ్చిన కూడ శత్రువులు మమ్ము స్వేచ్ఛగా ఉండనివ్వడం లేదని భావించి తమ స్వేచ్ఛ కోసం ఏ విధమైన త్యాగానికైన వారు సిద్ధముగా ఉండేవారు. అంతేగాని వారు ఎలాంటి అల్లరులు, అలజడులు సృష్టించలేదు. కాని నేడు ప్రభుత్వాలపై ఆధిపత్యం చేజిక్కించుకోవడం కోసం యువకులను ఎత్తుకెళ్ళుచున్నారు. ఆ తరువాత వారిని క్రూర స్వభావికులుగా మార్చుతున్నారు. గత కొద్ది క్రితం సిరియా నుండి ఒక 14 సం॥ బాలుడు వారి నుండి తప్పించుకొని వచ్చెను. నేను స్కూల్ నుండి ఇంటికి వస్తుండగా నన్ను ఎత్తుకెళ్ళారు, ఆ తరువాత బలవంతముగా నాకు శిక్షణనిచ్చినారు.

ముందుగా నేను అంగీకరించక పోవడం వలన నాపై దౌర్జన్యం చేసారు. చివరికి నన్ను పోరాటంలోకి దింపారు. సమయం చూసి నేను తప్పించుకొని వచ్చాను అని ఆ బాలుడు మీడియా ముఖముగా తెలిపెను. ముసల్మానులు ఇస్లాం పేరున ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుచున్నారు. ఇలాంటి దుశ్చర్యలు ఇస్లాం బోధనలకు పూర్తి విరుద్ధం. ఇస్లాం ఒకవేళ యుద్ధంనకు అనుమతి నిచ్చినచో, ప్రాణాలను అర్పించమని బోధించినచో అది కేవలం ధర్మమును రక్షించడం కోసమే. వారిలో త్యాగ స్ఫూర్తి ఉన్నందున వారు ధర్మ రక్షణ కోసం, ప్రపంచంలో శాంతి నెలకొల్పుటకు పోరాడారు. కావున నేడు జిహాద్ చేయుచున్నవారికి, అలనాడు జిహాద్ చేసిన వారికి చాలా వ్యత్యాసం గలదు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి.

"నేను నా జమాఅత్‌లో కూడ అనుచర వర్గీయుల ఆదర్శమునే చూడలనుకుంటున్నాను. వారు అల్లాహ్ తాలాకే ప్రాముఖ్యతనివ్వాలి. అందులో ఎలాంటి ఆటంకం ఏర్పడకూడదు. వారు తమ ప్రాణాలను, ధనమును చిన్నచూపుతో చూసిరి. నేను గమనిస్తున్నాను . కొందరి పోస్ట్ కార్డులు వస్తున్నాయి. ఎవరికైన వారి వ్యాపారంలో గాని, వారి పనులలో గాని ఏదేని నష్టం వాటిల్లినచో వెంటనే అనుమానంనకు గురి అవుతుంటారు. ఇలాంటి స్థితిని చూసినచో వారు అసలైన ఉద్దేశం మరియు లక్ష్యం నుండి ఎంత దూరంలో ఉన్నారో చక్కగా అర్థం చేసుకోవచ్చును. వారిలో , అనుచరులలో ఎలాంటి తారతమ్యాలు ఉన్నవో ఆలోచించండి. అనుచరులు దేవున్ని సంతోషపెట్టుటకు ప్రయత్నించేవారు. అందుకోసం వారు ఎలాంటి కష్టాలనైన, బాధలనైన అనుభవించుటకు సిద్ధముగా ఉండిరి. ఒకవేళ ఎవరికైన కష్టాలు, బాధలు ఎదురవ్వనిచో, లేదా ఆలస్యమైనచో వారు రోధించేవారు. ఆ కష్టాల వెనుక దేవుని ప్రీతి, దైవానుగ్రహపు సంపదలు ఉన్నవని వారు భావించిరి." మరల వారు ఒక పార్సి పంక్తిని ప్రస్తావించిరి. "అల్లాహ్ తాలా నుండి ఏదేని ఒక ఆపద ఒక జాతికి వచ్చినచో దాని తరువాత దేవుని అనుగ్రహపు నిధులు దాగి ఉన్నవని అర్థం."

మరల ఇట్లనిరి: " వారి పొగడ్తలతో పవిత్ర ఖుర్ఆన్ నిండి ఉన్నది. దానిని తెరచి చూడుము. అనుచరుల జీవితం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యతకు ఒక ఆచరణాత్మక నిదర్శనం. అనుచరులు చేరుకున్న స్థానమును గూర్చి పవిత్ర ఖుర్ఆన్ ఈ విధముగా ప్రకటించింది. అనగా వారిలో కొందరు వీరమరణం పొందిరి. వాస్తవానికి వారు వారి జీవిత పరమార్థంను పొందిరి. మరి కొందరు వీరమరణం కోసం ఎదురు చుస్తున్నారు. (అహ్జాబః :24) అనుచరులు ప్రాపంచిక కోరికలను అనుసరించలేదు. అనగా చాలా కాలం జీవించాలని, సిరి సంపదలతో తూల లాడాలని, ఎలాంటి ఆవేదన ఉండకూడదని, సు:ఖపరమైన జీవితం కావాలని కోరుకోలేదు." మరల వారిట్లనిరి: " ఇలాంటి అనుచరుల ఆదర్శమును చూసినచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరిశుద్ధ ఆత్మ శక్తి సామార్థ్యమును కీర్తించాలనిపిస్తుంది. అనుచరుల జీవితంను వారు (స) ఎంతగా మార్చినారో. వారిని పూర్తిగా దైవద్యానులుగా మార్చివేసిరి. అల్లాహుమ్మ సల్లె అలా ముహమ్మదిన్ వ అలా అలే ముహమ్మదిన్ వ బారిక్ వసల్లిమ్."

మరల వారిట్లు తెల్పిరి. "సారంశమేమనగా, మనము అల్లాహ్ తాలా ప్రీతిని ఆశించువారము కావలెను. అదియే మన జీవిత పరమార్థము కావలెను. మన ప్రయత్నములన్నియు కేవలం అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకే వినియోగించాలి. ఒకవేళ కష్టాలను అనుభవించడం వలనే, బాధలను చవిచూడడం వలనే మనకు లభించినను పొందుటకు ప్రయత్నించాలి. ఈ దైవ ప్రీతి ప్రపంచము మరియు దాని కోరికలన్నింటి కన్న ఎంతో శ్రేష్టమైనది. (మల్ఫూజాత్ సంపుటి8, పుట 82-83, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

అల్లాహ్ తాలా మనందరికి ఈ బాధ్యతను నెరవేర్చు అవకాశమును కల్పించుగాకా!. (ఆమీన్)

# జుమా ప్రసంగము

నేడు మార్చి 23వ తేది. ఈ రోజును జమాఅత్ సభ్యులు మసీహ్ మౌవూద్ దినోత్సహముగా జరుపుకుంటాము. మసీహ్ మౌవూద్ దినోత్సహము పేరున ఈ రోజు జమాఅత్ సభలు నిర్వహిస్తారు. రేపు, ఎల్లుండి శని, ఆదివారములు. అనేక చోట్ల జమాఅత్‌లు ఈ రోజులలో సభలు నిర్వహిస్తుంది. అందులో జల్సా ప్రాముఖ్యత, కారణములను గూర్చి పూర్తి వివరముగా తెలుపుకోవడం జరుగుతుంది.

"దైవ ఏకత్వము, మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవమర్యాదలు, సత్యము, దైవ గ్రంథము అల్లాహ్ తాలా తరపున అయినందున హింస, దౌర్జన్యముతో దాడులు చేయబడెను. అలాంటప్పుడు అల్లాహ్ ప్రకోపము శిలువను విరగ్గొట్టు వారిని ఆశించదా? అల్లాహ్ తాలా తన వాగ్దానము **ఇన్నా నహను నజ్జల్‌న జ్జిక్‌ర,వ ఇన్నా లహు ల హాఫిజూన్** (అల్ హజర్ :10)ను మరచిపోయాడా?. అల్లాహ్ తాలా వాగ్దానములన్నియు సత్యమైనవే నని గుర్తుంచుకొనుము.

"వారి హృదయములో లోభితనం, మొండితనం లేనిచో నామాటలను ఆలకిం, నన్ను అనుసరించవలెను. అనంతరం అల్లాహ్ తాలా వారిని అంధాకారములో పడవేయునా? లేకా కాంతి వైపు తీసుకవెళ్ళునా? చూడవచ్చును. సహనము వహిస్తూ సత్యముతో నన్ను అనుసరించువాడు ఎన్నడు నాశనము కాదని నా నమ్మకము. అంతరించి పోని జీవితం నుండి అతడు భాగమును పొందును." ( అనగా ఈ ప్రపంచములో అతడు గౌరవమును పొందును, పరలోకములో కూడ అతనిపై అల్లాహ్ తాలా తన అనుగ్రహములను కురిపించును.)

'నేను అల్లాహ్‌పై ప్రమాణము చేసి చెబుతున్నాను. నా సత్యము కొరకు వేలాది సంకేతములు బహిర్గతమైనవి. అగుచున్నవి. భవిష్యత్తులో కూడ అగును. ఒకవేళ ఇది మానవ కల్పితమైనచో దీనికి ఇంత సహాయ సహకారములు అందేవి కావు." ( హఖీఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 22,పుట 48) ఇది అల్లాహ్ తాలా ప్రణాళిక అయినందునే అతని సహాయ సహకారములు అందుచున్నవి.

"ఏ విధముగానైతే ప్రతి పంట కోతకు ఒక సమయం ఉంటుందో అదే విధముగా దుర్గంధమును దూరం చేయుటకు కూడ ఒక సమయం ఉంటుంది. సజ్జనులను అవమానించడంలో, హేళన చేయడంలో హద్దులు దాటిపోయారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈగలకు , దోమలకు ఇచ్చినంత ప్రాముఖ్యతను కూడ ఇవ్వడం లేదు. ప్రజలు కీటాకాలను చూసి కూడ భయపడుతుంటారు. చీమల నుండి కూడ జాగ్రత పడుతుంటాడు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించుదానికి ఏ మాత్రం భయపడడం లేదు. కజ్జబు బి ఆయాతినా అను సూక్తికి అనుగుణముగా నిలుస్తున్నారు. ఎంతగా వారి నోరు తెరుచుకుంటుందో అంతగా తెరుస్తున్నారు. నోరు తెరచి దౌర్జన్యము, దూషణలకు పాల్పడుచునారు.

నేడు ఒక ప్రకటణ మరియు శుభవార్త కూడ చేయడం జరుగుతుంది. ఖాదియాన్ నుండి వెలువడే అల్ హకమ్ వార పత్రిక మరల నేటి నుండి పున:ప్రారంభమవుచున్నది. గతంలో రెండవసారి 1934లో ప్రారంభించబడినను కొన్ని కారణాల వలన మూసివేయబడింది. కాని ఆంగ్ల బాషలో నేడు ఇక్కడి నుండి దీనిని మరల ప్రారంబించడం జరుగుతుంది. ఈ రోజు మసీహ్ మౌవూద్ దినోత్సవం. ఈ పత్రిక హజ్రత్ మసీహ్ మౌవూద్ కాలంనకు చెందినది. ప్రచురణలో తక్కువగా ఉన్నను. ఇంటర్‌నెట్‌లో మాత్రం పూర్తిగా ఉండును.

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్**
**క్రీ.శ. 23 మార్చి 2018 ( 23 అమాన్ 1397 హి.షు) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

నేడు మార్చి 23వ తేది. ఈ రోజును జమాఅత్ సభ్యులు మసీహ్ మౌవూద్ దినోత్సహముగా జరుపుకుంటాము. మసీహ్ మౌవూద్ దినోత్సహము పేరున ఈ రోజు జమాఅత్ సభలు నిర్వహిస్తారు. రేపు, ఎల్లుండి శని, ఆదివారములు. అనేక చోట్ల జమాఅత్‌లు ఈ రోజులలో సభలు నిర్వహిస్తుంది. అందులో జల్సా ప్రాముఖ్యత, కారణములను గూర్చి పూర్తి వివరముగా తెలుపుకోవడం జరుగుతుంది.

ప్రస్తుతం నేను మసీహ్ మౌవూద్ అవతరణ అవసరము, ఉద్దేశము, స్థాయిని తెలిపిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కొన్ని పంక్తులను ప్రవేశపెట్టుతాను. వారి ప్రకటన తరువాత నామ మాత్రపు ముస్లిం ధర్మ పండితులు వారికి వ్యతిరేకముగా సామాన్య ముస్లిములను రెచ్చగొట్టుటకు శతవిధాలుగా ప్రయత్నించారు. కాని అల్లాహ్ తాలా సహాయ సహకారములతో వారి జమాఅత్ రోజురోజుకు అభివృద్ధి చెందుచున్నది. సత్యవంతులు వారి జమాఅత్‌లో ప్రవేశించుచున్నారు.

అల్లాహ్ తాలా వాగ్దానములను మేరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహి వసల్లం తమ రాకను ఇట్లు తెలిపిరి. నేను మసీహ్ మౌవూద్‌నని తెలుపుచూ వారిట్లనిరి:

"దైవ ఏకత్వము, మహాప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవమర్యాదలు, సత్యము, దైవ గ్రంథము అల్లాహ్ తాలా తరపున అయినందున హింస, దౌర్జన్యముతో దాడులు చేయబడెను. అలాంటప్పుడు అల్లాహ్ ప్రకోపము శిలువను విరగ్గొట్టు వారిని ఆశించదా? అల్లాహ్ తాలా Ôq y >±ýeΠ **ఇన్నా నహను నజ్జల్‌న జ్జిక్‌ర,వ ఇన్నా లహు ల హాఫిజూన్** (అల్ హజర్ :10)ను మరచిపోయాడా?. అల్లాహ్ తాలా వాగ్దానములన్నియు సత్యమైనవే నని గుర్తుంచుకొనుము. అతడు తన వాగ్దానముమేరకు ప్రపంచములో ఒక భయపెట్టు వానిని పంపెను. కాని ప్రపంచము అతన్ని స్వీకరించలేదు. కాని అల్లాహ్ అతన్ని తప్పక స్వీకరించును. అతి గొప్ప బలమైన దాడులతో అతని సత్యాన్ని బహిర్గతము చేయును. నేను అల్లాహ్ తాలా సత్యమైన వాగ్దానముల మేరకు మసీహ్ మౌవూద్‌గా అవతరించినాని నేను నిజాన్ని తెలుపుచున్నాను. మీరు కోరినచో స్వీకరించవచ్చును లేదా తిరస్కరించవచ్చును. కాని మీరు తిరస్కరించినచో జరిగే నష్టమేమి లేదు. అల్లాహ్ తాలా సంకల్పించినది జరుగును. ఎందుకనగా అల్లాహ్ తాలా ముందుగానే బరాహీనే అహ్మదియ్యాలో ఇట్లు తెలిపెను." **సదకల్లాహు వ రసూలహు వకాన వాఅదన్ మఫ్‌ఊలా.** (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 206, ముద్రణ 1985, ప్రచురణ ఇంగ్లాండ్.) అనగా అల్లాహ్ తాలా, అతని ప్రవక్త వాక్కు నిజమయ్యేను. అల్లాహ్ వాగ్దానము పూర్తి అయ్యెను.

మరో సందర్భమున వారిట్లనిరి.

"ప్రవకృత్వ విధానములో ఈసంస్థను పరీక్షించి చూడుము. అనంతరం సత్యము ఎవరి వైపు ఉన్నదో ఆలోచించుము. భావరూప సూత్రములు, ప్రతిపాదనలతో ఏమియును కాదు. నేను భావరూప మాటలతో తనను తాను దృవీకరించుకోను. నేను నా ప్రకటనను ప్రవక్తృత్వ విధానముతో పరీక్షించెదను. ఈ సూత్రము ప్రకారం అతని సత్యమును ఎందుకు పరీక్షించకూడదు." ఇట్లనిరి. "మనస్ఫూర్తిగా నా మాటలు వినేవారు తప్పక లబ్ది పొందేదరు. చివరికి వారు స్వీకరించెదరు. ఎవరైతే ఒకటికి మరొకటి చూసునో అతన్ని ఎన్ని ఆధారములను చూపించి ఇవి రెండు కావు ఒకటే అని నమ్మించినను అతడు నమ్మలేదు. ఒక కథనము ఇలా ఉండెను. ఒక సేవకుడు ఉండేవాడు. యజమాని అతనిని లోపలి నుండి అద్దము తీసుకరమ్మని ఆదేశించెను. అతడు లోపలికి వెళ్ళి తిరిగి వచ్చి లోపల రెండు అద్దాలు గలవు, వాటిలో ఏ అద్దమును తీసుకరావాలి అని ప్రశ్నించెను. అందుకు యజమాని ఒకటే ఉన్నది రెండు లేవని సమాధానం ఇచ్చెను. అందుకు ఆ సేవకుడు నేను అబద్ధము ఆడుచున్నానా? అని ఎదురు ప్రశ్నించెను. అందుకు యజమాని మంచింది, ముందు అందులో ఒక అద్దమును పగల గొట్టుమని సలహా ఇచ్చెను. దానిని పగలగొట్టినప్పుడు వాస్తవానికి తాను పొరబడ్డానని గ్రహించాడు." మరల ఇట్లనిరి. " కాని నాకు వ్యతిరేకముగా నిలబడిన ఈ సేవకులకు నేను ఏ విధమైనా సమాధానమును ఇవ్వగలను." మరల ఇట్లనిరి. " మొత్తానికి వీరు పదే పదే ప్రవేశపెట్టునది కేవలం హదీస్‌లను మాత్రమేనని,

అది కూడ ఒక ఆలోచనలతో కూడినవే అని వాటిని గురించి భావిస్తుంటారు. ఒకరోజు వారు ప్రవేశపెట్టు ఈ అంశాలను చూసి ప్రజలు నవ్వుకొందురని గ్రహించెదరు. ” మరల ఇట్లనిరి. “మా ప్రకటణ గురించి మాతో నిదర్శనము అడుగుట ప్రతి సత్యాన్వేషుని బాధ్యత. ఇందుకు మేము ప్రవక్తలు తెలిపినదే తెలుపుతాము. ఖుర్ఆన్, అహదీస్, వివేక నిదర్శనములను, నేడు గల ప్రస్థుత అవసరములను చూసినచో సంస్కర్తను ఆశించుచున్నవి. అల్లాహ్ తాలా నా హస్తమున బహిర్గతపరచిన సంకేతములను నేను ఒక క్రమ పద్దతిలో రచించితిని. ఇందులో సమారు 150 సంకేతములు గలవు. వాటికి సుమారు కోటిన్నర మంది సాక్షులుగా ఉన్నారు. అవివేకపు మాటలు తెలుపుట ఉత్తముని లక్షము కాదు. అందుకే అతడు న్యాయమూర్తిగా అవతరించునని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిరి. అతని తీర్మాణాన్ని స్వీకరించుము. ఎవరి హృదయములో కల్మషము ఉండునో వారు స్వీకరించుటకు సిద్ధముగా ఉండరు. అందుకోసమే వారు అనవసరపు సంభాషణలు, నిందారోపణలు చేస్తుంటారు. కావున వారు అల్లాహ్ తాలా తన వాగ్దానము మేరకు అతి గొప్ప నిదర్శనములతో నా సత్యమును బహిర్గతము చేయునని గుర్తుంచుకోవలెను. ఒకవేళ నేను అసత్యమాడినచో అతడు తక్షణమే నన్ను హతమార్చునని నేను నమ్ముతాను. ఎందుకనగా నా వ్యాపారమంతా అతని వ్యాపారమే. నేను అతని తరుపు నుండే వచ్చాను. నన్ను తిరస్కరించినచో అతన్ని తిరస్కరించినట్లు అగును. అందుకే అతడు స్వయముగా నా సత్యమును బహిర్గతమొనర్చును.”

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 34-35, ముద్రణ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

మసీహ్ మౌవూద్‌ను తిరస్కరించడంతో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తిరస్కరించినట్లు అగునని మరింత విస్తృతముగా తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ ఇట్లనిరి.

నన్ను తిరస్కరించడం వలన కేవలం మీరు నన్ను తిరస్కరించినట్లు గాకుండా అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను తిరస్కరించిన వారగుదురు. ఎందుకనగా నన్ను తిరస్కరించు వారు ముందుగా మఅజల్లాహ్ అల్లాహ్‌ను తిరస్కరించిన వారగుదురు. అంతర్గతముగా, బాహ్యాముగా అలజడులు అధికమవ్వటాన్ని అతడు చూస్తున్నాడు. మరొక ప్రక్క అల్లాహ్ తాలా తన వాగ్దానము **ఇన్నా నహను నజ్జల్‌న జ్జిక్ర,వ ఇన్నా లహు ల హాఫిజూన్** (అల్ హజర్ :10)ను చేసినప్పటికి వారి సంస్కరణ కోసం ఎలాంటి ఏర్పాటు చేయలేదు. వాస్తవానికి వారు ఇస్తిక్‌లాఫ్ సూక్తిలో మూసా పరంపర వలే ముహమ్మదియ్య పరంపరలో కూడ ఖలీఫాల పరంపరను ప్రారంభించెదనని వాగ్దానము చేసినాడని నమ్మెదరు. కాని మాజ్ అల్లాహ్ అతడు తన వాగ్దానమును పూర్తి చేయలేకపోయాడు. ప్రస్థుతం ఏ ఖలీఫా కూడ ఈ సమాజంలో లేడు. ఇంతటితోనే ఆగకుండా వారు ఆ తరువాత ఒక్కడుగు ముందుకేసి పవిత్ర ఖుర్ఆన్‌లో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హజ్రత్ మూసా అలైహిస్సలాంతో పోల్చడం జరిగిందనే విషయం కూడ సరైనది కాదని నమ్మాలి. మఅజ్ అల్లాహ్. ఎందుకనగా ఈ పరంపర యొక్క మొదటి మరియు చివరి అనుసందానం కొరకు ఈ పద్నాలుగవ శతాబ్ధములో ఈ సమాజంలో కూడ ఏ విధముగానైతే మూసా పరంపరలో పద్నాలుగవ శతాబ్దంలో మసీహ్ అవతరించాడో అదే విధముగా ఒక మసీహ్ అవతరించి ఉండ వలసింది. అలా అవతరించనిచో పవిత్ర ఖుర్ఆన్ యొక్క ఈ సూక్తిని **వ ఆఖరీన మిన్‌హుం లమ్మా యల్‌హకూ బిహిం** (జుమఅ: 4) కూడ తిరస్కరించవలసి వస్తుంది. ఎందుకనగా ఇందులో కూడ అహ్మద్ యొక్క ప్రతి రూపము అవతరించునని తెలుపడం జరిగింది. ఈ విధముగా చూసినచో పవిత్ర ఖుర్ఆన్‌లోని ఎన్నో సూక్తులను తిరస్కరించవలసి ఉంటుంది. ఒకరకముగా చూసినచో అల్ హందు లిల్లాహి నుండి వన్నాస్ వరకు పూర్తి ఖుర్ఆన్‌ను వదిలి వేయవలసి వస్తుందని నేను తెల్పుచున్నాను. కావున నన్ను తిరస్కరించడం సాధారణమైన విషయమేనా? అని ఒక్కసారి ఆలోచించండి. ఈ విషయమును నేనే స్వయముగా ప్రకటించడం లేదు. దేవునిపై ప్రమాణం చేసి తెలుపుచున్నాను. నన్ను విడిచి పెట్టువాడు, నన్ను తిరస్కరించు వాడు, మాట పూర్వకముగా కాకపోయినను, ఆచరణ పూర్వకముగా తిరస్కరించినను అతడు పవిత్ర ఖుర్ఆన్‌ను పూర్తిగా తిరస్కరించిన వాడును మరియు అల్లాహ్‌ను వీడిన వాడగును. నాకు అందిన ఒక సువర్తవాణిలో కూడ ఈ విషయంను గూర్చి సంకేతము గలదు. **“అంత మిన్ని వ అనా మిన్‌కా”** మరల వారిట్లు తెల్పిరి. నిస్సందేహముగా నన్ను తిరస్కరించినచో దేవుడిని తిరస్కరించినట్లు అగును. నన్ను స్వీకరించడం దేవుడిని బలపర్చినట్లు అగును. అతని ఉనికిపై పూర్తి విశ్వాసంను కల్గిన వారగుదురు. మరల తెల్పునదేమనగా నా తిరస్కరణ కేవలం నా తిరస్కరణయే అనబడదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను తిరస్కరించినట్లు అగును. కావున నన్ను తిరస్కరించుటకు, వ్యతిరేకించుటకు ముందుకు వచ్చేవారు ఒక్కక్షణం నిండు మనస్సుతో ఆలోచించి అతడు ఎవరిని తిరస్కరిస్తున్నాడో? ఫత్వా జారి చేయమనండి.

మసీహ్ మౌవూద్‌ను తిరస్కరించడం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను తిరస్కరించినట్లు అవుతుందని, అందుకు కల కారణం ఏమిటి? అని మిక్కిలి వివరిస్తూ వారిట్లు తెల్పిరి.

ఎందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను తిరస్కరించినట్లు అవుతుంది? ఈ విషయాన్ని వివరిస్తూ వారిట్లు తెల్పిరి. “ఏ విధముగా అనగా, ప్రతి శతాబ్ది ఆరంభమున ఒక సంస్కర్త అవతరించునని వారు చేసిన వాగ్దానము మఅజల్లాహ్ అసత్యమయ్యేను. అటులనే వారు **ఇమామకుమ్ మిన్‌కుమ్** అని తెలిపిరి. మఅజల్లాహ్ అది కూడ అసత్యమయ్యేను. శిలువ కుట్ర సందర్భమున ఒక మసీహ్, మహ్ది అవతరించునని వారు శుభవార్తనందించిరి. మఅజల్లాహ్ అది కూడ అసత్యమయ్యేను. ఎందుకనగా కుట్ర ఏర్పడినది. కాని అవతరించవలసిన ఇమామ్ మాత్రం అవతరించలేదు. ఈ విషయములను ఒకరు అంగీకరించినచో అతడు ఆచరణాత్మకముగా ఆం హాజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తిరస్కరించిన వాడగునా? కాడా?.” మరల ఇట్లనిరి. “ మరల నేను మీకు తెల్పునదేమనగా, నన్ను తిరస్కరించడం సాధరణమైన విషయమేమి కాదు. నన్ను అవిశ్వాసుడు అనుటకు ముందు స్వయముగా అతడు అవిశ్వాసుడు కావలెను. నన్ను అధార్మికుడు, మార్గభ్రష్టుడు అనడంలో ఆలస్యం కావచ్చును. కాని స్వయముగా అతడు తన అధార్మికతను, మార్గ భ్రష్టత్వమును స్వీకరించవలెను. నన్ను ఖుర్ఆన్ మరియు అహదీస్‌లను వదిలిపెట్టినవాడు అని ప్రకటించుటకు ముందు ప్రకటించేవాడు స్వయముగా ఖుర్ఆన్‌ను మరియు అహదీస్‌లను విడిచి పెట్టవలసి ఉంటుంది. చివరికి అతడే విడిచి పెట్టును.” మరల ఇట్లనిరి. “ నేను ఖుర్ఆన్, హదీస్‌ను దృవీకరించు, సంకేతమును. నేను దుర్మార్గుడను కాను. నేను మార్గదర్శకున్ని. నేను అవిశ్వాసున్ని కాను. విశ్వాసులలో మొదటి వాడను. అల్లాహ్ చెప్పినది మాత్రమే నేను చేప్తాను. ఇదే సత్యము. అల్లాహ్ తాలాపై నమ్మకము గలవాడు, ఖుర్ఆన్ మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను సత్యమని నమ్మినవానికి నా ప్రకటనను విని మౌనమును వహించుటయే ఉత్తమం. కాని హద్దులు దాటు వారికి, అమర్యాదగా ప్రవర్తించువానికి మరి శిక్షేమిటి?. అల్లాహ్ తాలా స్వయముగా వారికి బుద్ధి చెప్పును. కావున నా విషయంలో తొందరపడి నిర్ణయము తీసుకోకుము. కేవలం సద్భావనతో, నిర్మలమైన మనస్సుతో ఆలోచించుము. ”

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 14-16. ముద్రణ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

మరొకచోట వారిట్లనిరి:

“వారి హృదయములో లోభితనం, మొండితనం లేనిచో నామాటలను ఆలకిం, నన్ను అనుసరించవలెను. అనంతరం అల్లాహ్ తాలా వారిని అంధాకారములో పడవేయునా? లేకా కాంతి వైపు తీసుకవెళ్ళునా? చూడవచ్చును. సహనము వహిస్తూ సత్యముతో నన్ను అనుసరించువాడు ఎన్నడు నాశనము కాడని నా నమ్మకము. అంతరించి పోని జీవితం నుండి అతడు భాగమును పొందును.” ( అనగా ఈ ప్రపంచములో అతడు గౌరవమును పొందును, పరలోకములో కూడ అతనిపై అల్లాహ్ తాలా తన అనుగ్రహములను కురిపించును. )

మరల వారిట్లు తెల్పిరి. “నిష్కపటమైన హృదయమును, దైవభక్తి గలవారి ముందు ద్వితీయ అవతరణ గురించి హజ్రత్ ఈసా అలైహిస్సలాం ఇచ్చిన తీర్పును ప్రవేశపెట్టుచున్నాను. యూదుల ప్రశ్న (మసీహ్ కంటే ముందు ఏలియా ప్రవక్త అవతరించవలెను) కు మసీహ్ ఇచ్చిన సమాధానము సరియైనదా? కాదా? ఎవరైనా నాకు అర్థమయ్యేటట్లు చెప్పండి. యూదులు తమ గ్రంథాన్ని చూపించేవారు. అందులో మలాకి ప్రవక్త ప్రవచనాలలో ముందు యేలియా వచ్చునని లిఖించబడి ఉన్నది. యేలినను పోలిన వ్యక్తిని గూర్తి లిఖించబడలేదు. ” మరల వారిట్లు తెల్పిరి: “కాని క్రైస్తవులు మాత్రం రావలసిన యోహన్న ఇతడే, కావలసిన వారు స్వీకరించుమని అని సమాధానం ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఒక న్యాయబద్ధమైన వ్యక్తి ముందు తీర్మాణం కోసం ఈ వ్యాజ్యమును పెట్టుము. అతడు తుది తీర్పును ఎవరి హక్కున ఇచ్చునో చూడండి. అతడు ఖచ్చితముగా యూదులకు అనుగుణముగానే తీర్పునిచ్చును. కాని అల్లాహ్‌ను విశ్వసించినటు వంటి ఒక విశ్వాసి మాత్రం దేవుని అవతారులు ఏ రూపంలో అవతరించెదరో గుర్తించెదరు. అంతేగాకా మసీహ్ చెప్పినది, చేసి చూపినదే సరైనదని పూర్తిగా నమ్మును. ఇప్పుడు కూడ ఆ స్థితియే ఉన్నదా? లేక మరేదైనా స్థితి ఉన్నదా?. (చెప్పండి. ) ఒకవేళ దైవభీతి ఉన్నచో ఈ ప్రకటన అసత్యమని ప్రచారం చేయుటకు శరీరం జలకరించును. విచారకరము! బాధకరమైన విషయమేమనగా ఫిర్అవూన్ సైన్యంలో గల ఒక వ్యక్తి ఉన్నంత విశ్వాసం కూడ వీరికి లేకుండా పోయిందే. అతడు ఇలా సమాధానం ఇచ్చెను ఒకవేళ ఇతడు అసత్యుడే అయినచో దేవుడే

స్వయముగా ఇతనని శిక్షించును. నా విషయంలో కూడ నిష్పాపరతతో ఆలోచించినచో ఇలాంటి సమాధానమే ఇచ్చేవారు. ఆపై దేవుడు నా పరంపరకు సహాయ సహకారములను అందించుచున్నాడా? లేకా నా పరంపరను నాశనం చేయుచున్నాడా? అని పరిశీలన దృష్టితో చూసేవారు. ”

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 30-31, ముద్రణ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

చిన్న నగరము నుండి వెలువడిన ఉద్యమము అల్లాహ్ తాలా కృపానుసారము నేడు 210 దేశాలలో వ్యాపించినది. ఇదే వారి సత్యమునకు నిదర్శనము. 30,40 సం॥ తరువాత కూడఅహ్మదియ్యత్ అనే సందేశము చేరుతుందో చేరదో తెలియని ప్రాంతాలకు కూడ సందేశము అందడమే కాకుండా చాలా దృడమైన విశ్వాసము గల వారిని అల్లాహ్ తాలా ఎలా పుట్టించెను ? అని ఆశ్చర్యము కలుగుతుంది. ఒక సంఘటన తెలుపుతాను.

ఆఫ్రికా ఖండములో బేనిన్ ఒక చిన్న దేశం. అందులో 2012వ సం॥లో జమాఅత్ స్థిరపడెను. అక్కడి ఒక గ్రామములో ఇబ్రాహీమ్ గారు అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. అంతకు ముందు వీరు సాధారణ ముస్లింలు, చాలా ధార్మిక విజ్ఞానము కలవారు. అహ్మదియ్యత్ స్వీకరించిన తరువాత వారు వినయ, విధేయతలో చాలా అభివృద్ధి చెందిరి. తమ బంధువులకు, సోదరులకు అహ్మదియ్య సందేశము అందించడం ప్రారంభించిరి. ఇతడు తన ప్రచారంతో మమ్ములను మా పురాతన ధర్మము నుండి దూరం చేయుచున్నాడని భావించిన అతని సోదరుడు అతని ప్రచారం పట్ల ఆగ్రహానికి గురిఅయి తన సోదరునితో వివాదములు చేయడం మొదలు పెట్టెను. అయినను వారు ప్రచారము చేస్తూనే ఉన్నారు. ప్రజలకు అహ్మదియ్యత్ మరియు స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను గూర్చి తెలుపడం ప్రారంభించిరి. అల్లాహ్ తాలా అనుగ్రహం మరియు వారి కృషి వలన చుట్టు ప్రక్కల మూడు గ్రామాల ప్రజలు అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. ఇతడు అహ్మదియ్యత్‌ను వ్యాపింపజేస్తానే ఉన్నాడు. కావున ఇతడికి తగిన శాస్త్రి ఇతనిని హతమార్చడమేనని భావించిన వారి సోదరుడు తన మిత్రునితో కలసి వీరిని హతమార్చుటకు ప్రణాళిక రచించెను. ఇబ్రాహీం గారిట్లు తెల్పిరి. ఆ సమయంలో నేను ఒక స్వప్నములో ఇట్లు చూసితిని. నా పెద్ద సోదరుడు, అతని మిత్రుడు కలసి ఒక గుంత త్రవ్వి అందులో దేనినో పాతిపెట్టుచుండిరి. మరల ఇబ్రహీం గారిట్లు అనిరి. స్వప్నము తరువాత మూడు రోజులకు వారి పెద్ద సోదరుని మిత్రుడు అకస్మాత్తుగా అనారోగ్యమునకు గురి అయ్యి అతి తొందరలోనే మరణించెను. అందుకు వీరు పెద్ద సోదరుడు నా అహ్మదియ్య సోదరుడు నా మిత్రునిపై మంత్ర తంత్రాలు చేసినాడని ప్రచారం చేయడం మొదలు పెట్టెను. మరల ఇబ్రహీం గారిట్లు తెల్పిరి. కొన్ని రోజుల తరువాత నేను మరొక స్వప్నమును. నా సోదరుడు ఒక చెట్టు ప్రక్కన నిలిచి తనను తాను కొలుచుకొంటున్నాడు. ఎవరైనా చనిపోతే అతనికి సమాధి త్రవ్వటకు ఒక చెట్టు కొమ్మతో భౌతికకాయాన్ని కొలిచే ఆచారము ఆ ప్రాంతములో గలదు. కొన్ని రోజుల తరువాత గర్భవతిగా ఉన్న వారి పెద్ద సోదరుని భార్య అకస్మత్తుగా అనారోగ్యమునకు గురి అయ్యి రెండు రోజులలోనే మృతి చెందినది. అంతేగాకా అతని పిల్లలందరు ఆనారోగ్యమునకు గురి అవుచుండిరి. అయినా కూడ అతనిపై ఏలాంటి ప్రభావం పడలేదు. అతని సోదరుడు మాత్రం ఇతడు మంత్రాలు చేసే వ్యక్తి అని ప్రచారము చేయుచు అక్కడి స్థానిక చీఫ్‌కు ఫిర్యాదు చేసి సహాయమును కోరెను. అతడు కొన్ని డబ్బులు తీసుకొనిరా! నీ సమస్యకు పరిష్కారమును చూపెదనని సమాధానం ఇచ్చెను. వారి సోదరుడు నగదు చెల్లించెను. ఇబ్రాహీమ్ గారిని చీఫ్ పిలిచి నీవు ఇదేమి చేస్తున్నావు?. అని కోపగించుకొనెను. ఈ క్రొత్త మతమునెందుకు నీవు అవలంభించావు. దీనిని వెంటనే వీడుము. లేనిచో రేపటి వరకు నీవు ప్రాణాలతో ఉండవని హెచ్చరించెను. అందుకు ఇబ్రాహీమ్ గారిట్లు సమాధానమిచ్చిరి. నేను ఈ మతమును సత్యమైనదని గ్రహించి స్వీకరించాను. కనుక దానిని నేను వీడలేను. జననం, మరణం అల్లాహ్ చేతిలో ఉన్నది. అందుకు ఆ చీఫ్ ఈ ప్రాంతములో నేనే దేవున్ని. నాకిష్టమొచ్చినట్లు నేను చేస్తాను. నేను ఏ తీర్మాణం చేయబోతున్నానో నీకు బాగా తెలుసు. రేపటి వరకు నీవు చనిపోవునని నేను ఎవరి గురించి అయిన అన్నచో అతడు తప్పక చనిపోవునని మరల హెచ్చరించెను. అందుకు ఇబ్రాహీం గారు మిమ్ములను నమ్మేవారిని గురించి మీరు శాసించవచ్చును. కాని ఈ విషయంలో నేను మిక్కిలి మాట్లాడదలచుకోలేదు. కాని నేను ఆ మతమును వీడలేనని ఖరాఖండిగా తెల్పుచున్నాను. ఎందుకనగా ఇదే నిజమైన, సత్యమైన ఇస్లాం ధర్మం. ఇది విన్న తరువాత అతనికి చాలా కోపం వచ్చింది. ఇతన్ని గదిలో బంధించమని అతడు తన వారిని ఆదేశించెను. అందుకు మీరు నా విషయంలో మీరు జోక్యం చేసుకోకండని ఇబ్రాహీం గారు అతనికి సూచించిరి. మొత్తనికి అక్కడి వారు చాలా అత్యాశపరులు. అందుకే కొంత నగదును తీసుకొని వారిని విడిచిపెట్టిరి. మరుసటి రోజు ఆ చీఫ్ సూర్యుని కిరణాలు చూడడానికి ముందే చీఫ్‌కు పశ్చవాత రోగము వచ్చెనని, అతడు కదిలలేని స్థితిలో ఉన్నాడని తెల్లావారే సరికి వార్త నలు దిక్కులకు వ్యాపించింది. రెండు మూడు రోజుల తరువాతనే అతడు మృతి చెందెను. దీనిని చూసి ఇద్రహీం గారి సోదరుడు మా మధ్యసంధి కుదర్చమని తమ వారి కుటుంబ పెద్దలతో మనవి చేసుకొనెను. నాకెవరితో వివాదము లేదు. మేము నిశ్చయముగా సంధినే కోరుకుంటాము, ఇదే నిజమైన ఇస్లాం సందేశమని వారనిరి. ఈ సంకేతము ఆ ప్రాంతములో చాలా ప్రభావమును చూపెను. అహ్మదియ్యత్ సత్యము రుజువయ్యేను. ఇలాంటి ఎన్నో సంకేతములు నేడు కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్య నిరూపనలో నిరూపితమగుచున్నవి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

“నేను అల్లాహ్‌పై ప్రమాణము చేసి చెబుతున్నాను. నా సత్యము కొరకు వేలాది సంకేతములు బహిర్గతమైనవి. అగుచున్నవి. భవిష్యత్తులో కూడ అగును. ఒకవేళ ఇది మానవ కల్పితమైనచో దీనికి ఇంత సహాయ సహకారములు అందేవి కావు.” ( హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22,పుట 48) ఇది అల్లాహ్ తాలా ప్రణాళిక అయినందునే అతని సహాయ సహకారములు అందుచున్నవి.

మరొక సందర్భములో సంస్కర్త యొక్క ఆవశ్యకత, మసీహ్ మౌవూద్ అవసరమును గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి:

“ఏ విధముగానైతే ప్రతి పంట కోతకు ఒక సమయం ఉంటుందో అదే విధముగా దుర్గందమును దూరం చేయుటకు కూడ ఒక సమయం ఉంటుంది. సజ్జనులను అవమానించడంలో, హేళన చేయడంలో హద్దులు దాటిపోయారు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈగలకు , దోమలకు ఇచ్చినంత ప్రాముఖ్యతను కూడ ఇవ్వడం లేదు. ప్రజలు కీటాకాలను చూసి కూడ భయపడుతుంటారు. చీమల నుండి కూడ జాగ్రత పడుతుంటాడు. కాని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించుడానికి ఏ మాత్రం భయపడడం లేదు. కజ్జబు బి ఆయాతినా అను సూక్తికి అనుగుణముగా నిలుస్తున్నారు. ఎంతగా వారి నోరు తెరుచుకుంటుందో అంతగా తెరుస్తున్నారు. నోరు తెరచి దౌర్జన్యము, దూషణలకు పాల్పడుచునారు. కావున వీటిని దూరం చేయవలసిన సమయం నిజముగా ఆసన్నమైనది. ఇలాంటి సమయంలోనే అతడు ఎల్లప్పుడు ఒక వ్యక్తిని అవతరింపజేస్తాడు. అతడు దేవుని గౌరవం, ప్రతిష్టల పట్ల చాలా పౌరుషంను కల్గి ఉంటాడు. ఇలాంటి వారికి అంతర్గతమైన సహాయ సహకారములు అందుతుంటాయి. వాస్తవానికి అల్లాహ్ తాలా స్వయముగా తానే అన్ని చక్కదిద్దుతాడు. కాని అతడు అవతరింపజేయుటలో ఒక సాంప్రదాయమును పూర్తి చేసిన వాడగును. **వలన్ తజిదా లి సున్నతిల్లాహి తబ్‌దీలా”**. కావున అల్లాహ్ తాలా తన సాంప్రదాయం ప్రకారం నన్ను అవతరింపజేయు సమయం ఇప్పుడు ఆసన్నమైనది.

మరల వారిట్లు తెల్పిరి: “ దేవుని గత పుటలను క్షుణ్ణముగా పరిశీలించినచో తెలియునదేమనగా, ఏదేని విషయం హద్దులు దాటి పోయినప్పుడు ఆకాశంలో ఏర్పాట్లు ప్రారంభమగును. ఇది ఏర్పాట్లు చేసుకునే సమయము. ఇది అందుకు ఒక సంకేతము. సమయాను కూలముగా, అవసరానికి అనుగుణముగా రావడమే ప్రవక్తల, ధార్మిక సహాయకుల స్వచ్ఛతకు ఒక పెద్ద నిదర్శనం. ఆకాశంలో ఏర్పాట్లు చేంయు సమయం ఇది కాదని ప్రజలను ప్రమాణం చేసి చెప్పమనుము. కాని గుర్తుంచుకోవలసిన విషయమేమనగా అల్లాహ్ తాలా స్వయముగా తానే అన్ని ఏర్పాట్లను చేయును. మేము మా జమాఅత్ సభ్యులు అందరు గదులలో కూర్చున్నను అతని కార్యము కొనసాగుతూనే ఉండును. దజ్జాల్ క్షీణదశకు చేరుకొనును. **తిల్‌కల్ అయ్యాము నుదావిలుహా బైయినన్నాసి.** దాని క్షీణదశ సమీపంనకు చేరుకున్నదని అతని పరిపూర్ణతయే సాక్షమిస్తుంది. ఇకపై అది క్రిందికి చూసునని దాని ఎదుగుదలయే చెప్పుచున్నది. దాని జనసాంద్రత దాని వినాశనమునకు కారణమగును. చల్లని గాలి వీస్తున్నది. అల్లాహ్ తాలా కార్యములు నెమ్మదిగా పరిపూర్ణ స్థాయికి చేరుకొనును. ఒకవేళ మన వద్ద ఎలాంటి ఆధారము లేకున్నను నేటి కాలంను క్షుణ్ణముగా ఆధ్యాయణం చేసినచో ముసల్మానులు పిచ్చివారి వలే నలువైపుల తిరుగుతూ మసీహ్ ఇంత వరకు శిలువను ముక్కలు ముక్కలు చేయుటకు ఎందుకు అవతరించలేదని అన్వేషణ ప్రారంభించవలసింది. అంతేగాని అతనిని తమ వివాదములను పరిష్కరించుటకు పిలువవలసింది కాదు. ఎందుకనగా అతని ప్రధాన కార్యము శిలువను ముక్కలు ముక్కలు చేయడం. అది నేటి కాలపు ఆవశ్యకత.”

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 396-398, ముద్రణ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

అదే విధముగా మరొక చోట వారిట్లు తెల్పిరి.“ నాస్తికత్వం కూడ అధికముగా వ్యాపించుచున్నది. నేను దానిని ఖండించుటకు కూడ వచ్చాను. ”

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 26 APR 2018 Issue No. 17

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

(మల్ఫూజాత్ సంపుటి7,పుట 28, ముద్రణ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

మరల వారిట్లు తెల్పిరి. " అందుకే వారికి మసీహ్ మౌవూద్ అని నామకరణం చేయడం జరిగింది. ఒకవేళ ముల్లాలకు మానవజాతి శ్రేయస్సు, ప్రయోజనం దృష్టియందున్నచో మాతో ప్రవర్తినట్లుగా వారు ఏ మాత్రం ప్రవర్తించేవారు కాదు. మాకు వ్యతిరేకముగా ఫత్వా జారి చేసి వారు ఇప్పటి వరకు ఏమి సాధించారో ఒక్కసారి ఆలోచించుకోవాలి. దేవుడు స్వయముగా ఇది కావాలని ఆదేశించినచో దానిని అడ్డుకొను వారు ఎవరు ఉన్నారు. "

మరల వారిట్లనిరి: " మనకు వ్యతిరేకముగా ఉన్నవారు కూడ ఒకరకముగా వీరు మన సేవకులు, పనివారే. ఏదో ఒక రకముగా వారు మన సందేశమును తూర్పు నుండి పడమరలకు చేరవేస్తున్నారు."

( మల్ఫూజాత్ సంపుటి 1, పుట 398, ముద్రణ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

వ్యతిరేకించేవారు వాస్తవానికి వారి వ్యతిరేకతల వలన అహ్మదియ్యా సందేశమును మరియు స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను ఇతరుల వరకు చేరవేయుచున్నారు. ఎందుకనగా ఇలా కూడ ప్రజలకు తెలుస్తుంది. ఫలాన మౌల్వీ వ్యతిరేకించడం వలన, ఫలాన ప్రాంతములో మీకు వ్యతిరేకముగా సంభాషణలు జరుగుచున్నందున మాలో ఒక అన్వేషణ కోరిక ఏర్పడిందని అనేకులు లేఖలు వ్రాస్తుంటారు, సంప్రదింపులు జరుపుతుంటారు. నేడు ఇంటర్నెట్ ద్వారా కూడ అన్ని ప్రాంతాల వారికి జమాఅత్ లెటరెచర్లు అందుబాటులో ఉన్నాయి. అనేక విషయాలను గూర్చి తెలుసుకోవచ్చును. భేదాభావాలను కూడ అధ్యాయణం చేయవచ్చు. ఆ విధముగా వాస్తవాలను ఆధ్యాయణం చేసిన తరువాత మేము జమాఅత్‌ను స్వీకరించుచున్నామని కూడ వ్రాస్తుంటారు. ఈ విధముగా కూడ మౌల్వీల వ్యతిరేకత ప్రచారానికి ఒక సాధనంగా పనిచేస్తుంది.

మేము ఇప్పటికే ఇస్లాం బోధనలను అచరిస్తున్నాము, ఇప్పటికే ఇన్ని వర్గములున్నవి. మరో క్రొత్త వర్గమును సృష్టించుకోవలసిన అవసరమేమిటి? మీ సంస్థలో ప్రవేశించే అవసరమేందుకు వచ్చింది? వారు ఇట్లనిరి. కొన్ని సందర్భాలలో మన అహ్మదీయులు కూడ ఆరోపణలు చేయువారి ముందు నిశబ్దముగా ఉంటారు. ఆ కాలంలో కూడ నేడు కూడ ఏం సమాధానం ఇవ్వాలో తెలియక ఇలా నిశబ్దమును వహించేవారు ఉన్నారు.

వారిట్లనిరి: " ఈ జమాఅత్ అవసరం ఎందుకు వచ్చింది అని ఆరోపించేవారు అనేకులు ఉన్నారు. మేము నమాజ్‌లు సల్పడం లేదా?, ఉపదీక్షను కొనసాగించడం లేదా?. ఇలా వారు తమను తాము మోసము చేసుకొనుచున్నారు. అమాయకులు ఇటువంటి మాటలను విని మోసపోయే అవకాశము ఎక్కువగా ఉన్నది. మనము నమాజ్ చదువుచున్నప్పుడు, ఉపవాస దీక్షలను కొనసాగిస్తున్నప్పుడు, దేవున్ని స్మరించుకున్నప్పుడు ఇలాంటి ఒక క్రొత్త అలజడి సృష్టించవలసిన అవసరం ఎందుకు వచ్చింది.?" వారిట్లరి. ఇటువంటి మాటలు అవివేకము, అజ్ఞానము వలన కలుగునని గుర్తుంచుకొనుము. ఇది నా పని కాదు. నేనీ సంస్థను ఏర్పాటు చేయలేదు. దీనిని అల్లాహ్ తాలా స్థాపించెను. ఎందుకనగా విశ్వాసము బలహీనమగుచు ఈ స్థాయికి క్షీణించెను. తుదకు విశ్వాస శక్తి అంతమయ్యేను. ఈ సంస్థ ద్వారా నిజమైన విశ్వాస స్ఫూర్తిని కలిగించుటకు అల్లాహ్ తాలా సంకల్పించెను. కనుక వారి విమర్శ నిరాధారమైనది. ముస్లింలు నిస్సందేహముగా బాహ్యముగా ఆచరించుచున్నారు. కాని వారిలో స్ఫూర్తి లేదు. దైవభీతి లేదు. వారిట్లనిరి. ముస్లిములనబడు వారి కర్మలు సత్కర్మలైనచో వారికి సత్ఫలితములు ఎందుకు కలగడం లేదు?.

ఈ విషయమును వివరించుచు వారిట్లనిరి: బాహ్యాంతర వివాదములు, దాడుల నుండి ఇస్లాంను రక్షించుటయే మసీహ్ మౌవూద్ ఆగమన ఉద్దేశము. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఈ వార్త అందించిరి. వారిట్లనిరి. చివరి కాలములో రెండు రకాల కుట్రలు ఏర్పడునని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వార్తనందించిరి. ఒకటి అంతర్గతమైనది. రెండవది బహిర్గతమైనది. ముస్లిములు సత్యమైన మార్గదర్శనమును అవలంభించకపోవడం, షైతానీ ప్రభావితములకు గురి అవుట అంతర్గత కుట్ర అగును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఉనికిపై నిందారోపణలు చేయుట బయటి కుట్ర అనబడును. నేను ఇది కూడ చాలా తీవ్రమైనది. అన్ని రకాల దాడులతో ఇస్లాంను కించపరచడం, ఇస్లాం నామమును చెరపుటకు ప్రయత్నము జరుగుచున్నది. మసీహ్ దైవత్వమును ఒప్పించుటకు , అతని శిలువ శాపమును విశ్వసించుటకు అన్ని రకాల ప్రయత్నములు, కుట్రలు పన్నుచున్నారు.

మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించితిమి. కనుక అల్లాహ్ తాలాతో మన బంధము దైవభీతి ప్రమాణము ఇతర ముస్లిముల కంటే ఎక్కువగా ఉండవలెను. మన కర్మల స్థితి ఇతరుల కంటే మెరుగ్గా ఉండవలెను. మన కర్మలు సదా అల్లాహ్ తాలా ప్రీతి ప్రకారము, సత్యమై ఉండవలెను.

సత్కార్మలేమిటి? పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా విశ్వాసముతో పాటు సత్కర్మలను ప్రస్తావించెను. ఎలాంటి పీడనము లేని కర్మను సత్కర్మ అందురు. మానవుని కర్మలను దొంగలు పడునని ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను. ఆ దొంగలెవరు?. అవి ప్రదర్శన, గర్వము. గర్వమనగా ఒక కర్మ చేసిన చేసి మనస్సులోనే సంతోషపడడం. అతనితో సభవించే వివిధ ప్రదర్శనములు, పాపముల వలన కర్మలు వృథా అగును. దుష్కార్మ అనగా దౌర్జన్యము, గర్వము, ప్రదర్శన అహంకారము, మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడి కనీసం ఆలోచించకపోవడం. పరలోకములో కూడ సత్కర్మల వలన మానవుడు రక్షించబడినట్లే ప్రపంచములో కూడ రక్షించబడును. అనగా పరలోకములో కూడ సత్కర్మల వలన మానవుడు రక్షించబడును. సత్కర్మలున్నచో అల్లాహ్ తాలా రాజీ పడును. బహుమానములతో సత్కరించబడును. ఇదే విధముగా ప్రపంచములో కూడ సత్కర్మలున్నచో ప్రాపంచిక ఇబ్బందులు, కష్టముల నుండి మానవుడు రక్షించబడును. కుటుంబములో ఒక్క వ్యక్తి సత్కర్మలు చేసినా అందరు రక్షించబడుదురు. ఇప్పుడు మీరు పశ్చాత్తాపముతోఎంత వరకు తమను తాము పవిత్రులుగా చేసుకుంటారో అల్లాహ్ తాలా చూడదలచెను. సదా ఇస్తిఘ్‌ఫార్ చేస్తుండవలెను. బాహ్యాంతర పాపములు, అతనికి తెలిసినా తెలియక పోయినా చెయ్యి, నాలుక, కాలు, ముక్కు కన్ను అన్నింటికి చెందిన పాపముల నుండి ఇస్తిఘ్‌ఫారం చేయవలెను. శరీరములోని ప్రతి అవయవము పాపము నుండి దూరముండవలెనని ప్రార్థన చేయగలరు. ఈ రోజులలో ఆదమ్ అలైహిస్సలాం ప్రార్థన చేయవలెను. అదేమనగా, రబ్బనా జలమ్‌నా అన్‌ఫుసనా వ ఇన్ లమ్ తఘ్‌ఫిర్లనా వతర్‌హమ్‌నా లనకూనన్న మినల్ ఖాసిరీన్. ఈ ప్రార్థన ఆరంభములోనే స్వీకరించబడెను. నిర్లక్ష్యముగా జీవితము గడపకుము. నిర్లక్ష్యముతో జీవితము గడపనివారు శక్తికి మించిన ఆపదలో పడరు. దైవాదేశము వెలువడనిదే ఏ ఆపద సంభవించదు. రబ్బికుల్లి షైయిన్ ఖాదిముక రబ్బి ఫఅఫ్‌జుని వన్‌సుర్‌ని వర్‌హమ్‌ని ఈ ప్రార్థన అల్లాహ్ తాలా దైవవాణి ద్వారా నాకు తెలిపెను. సర్వము అల్లాహ్ తాలా చేతిలోనే గలదని మేము నమ్ముతాము.

నేడు ఒక ప్రకటణ మరియు శుభవార్త కూడ చేయడం జరుగుతుంది. ఖాదియాన్ నుండి వెలువడే అల్ హకమ్ వార పత్రిక మరల నేటి నుండి పున:ప్రారంభమవుచున్నది. గతంలో రెండవసారి 1934లో ప్రారంభించబడినను కొన్ని కారణాల వలన మూసివేయబడింది. కాని ఆంగ్ల బాషలో నేడు ఇక్కడి నుండి దీనిని మరల ప్రారంబించడం జరుగుతుంది. ఈ రోజు మసీహ్ మౌవూద్ దినోత్సవం. ఈ పత్రిక హజ్రత్ మసీహ్ మౌవూద్ కాలంనకు చెందినది. ప్రచురణలో తక్కువగా ఉన్నను. ఇంటర్‌నెట్‌లో మాత్రం పూర్తిగా ఉండును. జుమా ప్రసంగం వెంటనే ఇది అల్ హకమ్. ఆర్గ్ లో లభించును. అదే విధముగా మొబైల్ ఫోన్ , ట్యాబ్‌లెట్‌లో అల్ హకమ్ అనే ఆప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని చదువవచ్చును. నేటి సంచిక మసీహ్ మౌవూద్ నెంబర్‌తో ప్రచురించడం జరిగింది. ప్రతి శుక్రవారం క్రొత్త సంచిక అప్‌లోడ్ చేయబడును. ప్రచురణ తక్కువగా ఉన్నప్పటికి ప్రజలు దీని నుండి ప్రయోజనం పొందవచ్చును. ఇప్పుడు ప్రారంభించిన ఈ ప్రచురణ శాశ్వతముగా కొనసాగునది కావలెను. ఇది ఆంగ్లములో ఉన్నందున ఆంగ్ల భాష ప్రియులు దీని ద్వారా ప్రయోజనం పొంద వచ్చును.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz